

# భారత్ ప్రతినిధి

తెలుగు దిన పత్రిక




సంపుటి: 3 సంచిక: 309 పేజీలు: 8 సంపాదకులు: రొళ్ళ రఘునాథ్ రెడ్డి ప్రచురణ: గుంటూరు మంగళవారం, 01 సెప్టెంబర్ 2026 వెల: 2 రూ/- RNI No: APTEL/2023/88990

VOLUME: 3 ISSUE: 309 PAGES: 8 EDITOR: ROLLA RAGHUNATH REDDY PUBLISHED: GUNTUR TUESDAY, 01 SEPTEMBER 2026 PRICE: 2 Rs/- BHARATH PRATHINIDHI

## భగీరథ ప్రయత్నంతో

# కరవు సీమకు కృష్ణమ్మ

**- 30 ఏళ్ల కల సాకారం..వెలిగొండ ప్రాజెక్టు తొలిదశ ప్రారంభించిన సీఎం**

- నల్లమల కొండల్ని చీల్చుకుని నల్లమల సాగర్‌కు కృష్ణమ్మ పరుగు
- తొలిదశతో 1.19 లక్షల ఎకరాలకు సాగునీరు..4 లక్షల మందికి తాగునీరు
- జలహారతి అనంతరం కృష్ణా జలాలకు సీఎం సాష్టాంగ నమస్కారం
- 2028లో రెండోదశ పూర్తి...మార్కాపురంలోనూ కృష్ణా పుష్కరాలు
- మార్కాపురం దోర్నాల వద్ద బహిరంగ సభలో సీఎం చంద్రబాబు ప్రసంగం








**మార్కాపురం,ఆగస్టు 31:** మూడు దశాబ్దాలుగా ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల ప్రజలు ఎదురుచూస్తున్న వెలిగొండ ప్రాజెక్టు కల సాకారమైంది. పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు మొదటి దశను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జాతికి అంకితం చేశారు. దోర్నాల మండలం గంటవానిపల్లె వద్ద నల్లమల కొండల్లోని జంట సొరంగాల నుంచి వెలువడిన కృష్ణా జలాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, జల హారతి ఇచ్చి స్వాగతించారు. అనంతరం ప్రాజెక్టు తొలిదశ ప్రారంభోత్సవానికి సూచికగా ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. కరవునేలను తాకిన కృష్ణా జలాలకు ముఖ్య మంత్రి సాష్టాంగ నమస్కారం చేశారు. శ్రీశైలం జలాశయంలోని కొల్లం వాగు నుంచి గ్రావిటీ ద్వారా తరలించిన కృష్ణా జలాలు వెలిగొండ జంట సొరంగాల మీదుగా గంటవానిపల్లె అక్విడెక్టుకు చేరుకుని నల్లమల సాగర్ వైపు పరుగులు తీశాయి. నల్లమల కొండలను చీల్చుకుని కాలువల్లో ప్రవహించిన కృష్ణమ్మకు స్థానిక మహిళలు, ప్రజలు పుష్పాలతో ఘన స్వాగతం పలికారు.ప్రత్యేక పూజల అనంతరం పవిత్ర జలాలను సీఎం చంద్రబాబు మంత్రులు మిగతా2లో...



# కిర్గిస్థాన్‌లో ఇరాన్ అధ్యక్షుడితో మోడీ భేటీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 31:** ప్రధాని మోదీ సోమవారం ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్‌తో భేటీ అయ్యారు. కిర్గిస్తాన్‌లో జరుగుతున్న షాంఘై కో-ఆపరేషన్ ఆర్గనైజేషన్ సమావేశంలో ఆ ఇద్దరు కలుసుకున్నారు. కిర్గిస్తాన్ రాజధాని బిష్కెక్‌లో ఆ మీటింగ్ జరిగింది. ఫిబ్రవరిలో ప్రారంభమైన ఇరాన్ వార్ తర్వాత తొలిసారి ఈ ఇద్దరు నేతలు కలుసుకున్నారు. ఇరాన్‌కు వ్యతిరేకంగా అమెరికా, ఇజ్రాయెల్ దళాలు అటాక్ చేసిన విషయం తెలిసిందే. ఇదే సమావేశాల్లో ఆర్మేనియా ప్రధాని నికోల్

మిగతా2లో...

# పరిశ్రమలన్నీ 33 శాతం పచ్చదనాన్ని పాటించాలి

- రేపటి తరాలకు పచ్చని భవిష్యత్తును అందించేందుకు సహకరించాలి
- పారిశ్రామిక వర్గాలకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపు




# కేసీఆర్ తన పదవికి రాజీనామా చేయాలి

- వేయి రోజుల్లో కెసిఆర్‌కు
- కోటి 24 లక్షల 40 వేల జీతభత్యాలు
- ఆందోళనలకు పిలుపునిచ్చిన రేవంత్ రెడ్డి




# విశాఖలో ఎఐజి ఆస్పత్రి నిర్మాణం

- 2వేల కోట్ల పెట్టుబడితో 9వేల మందికి ఉపాధి
- శంకుస్థాపన చేసిన మంత్రి లోకేశ్
- ఆలిండియా రేడియో సెంటర్‌లో రోశయ్య విగ్రహావిష్కరణ



**విశాఖపట్నం,ఆగస్టు 31:** ఆసియాలోనే ప్రసిద్ధి చెందిన ఏఐజీ ఆసుపత్రి రాష్ట్ర ప్రజలకు అందుబాటులోకి రానుంది. ఈ మేరకు విశాఖ 8వ వార్డులోని ఎండాడ వద్ద ఏఐజీ హాస్పిటల్స్ నిర్మాణానికి సంస్థ ఛైర్మన్ డాక్టర్ డి.నాగేశ్వర్ రెడ్డితో కలిసి విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ భూమిపూజ చేశారు. ఎండాడ వద్ద వేదిక ప్రాంగణానికి చేరుకున్న మంత్రి లోకేశ్‌కు ఏఐజీ హాస్పిటల్స్ ప్రతినిధులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆసుపత్రి నిర్మాణ పనులకు మంత్రి శిలాఫలకాన్ని ఆవిష్కరించి శంకుస్థాపన చేశారు.

మిగతా2లో...



# బాణాసంచా కర్మాగారంలో భారీ పేలుడు

- పేలుడు ధాటికి 11 మంది దుర్మరణం
- యూపి సిఎం యోగి ఆదిత్యనాథ్ తీవ్ర దిగ్భ్రాంతి

**లక్నో, ఆగస్టు 31:** ఉత్తర్‌ప్రదేశ్‌లోని కౌశాంబి జిల్లాలో సోమవారం మధ్యాహ్నం ఘోర మిగతా2లో...

# ఎపి మద్యం కేసులో సిట్ తీరు

**- అసహనం వ్యక్తం చేసిన సుప్రీంకోర్టు**



**న్యూఢిల్లీ, ఆగస్టు 31:** ఏపీలో మద్యం అక్రమ రవాణా కేసులో సిట్ తీరుపై సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది. రెండేళ్లుగా కేసు నడుస్తోందని, ఇంతవరకు ఏం కనుగొనలేదని పేర్కొంది. ముందుగా సిట్ తీరును ఎగ్జామిన్ చేసి.. ఆ తర్వాత హైకోర్టు తీర్పును పరిశీలిస్తామని తెలిపింది. రాజ్ కెసిరెడ్డి కేసులో హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ సిట్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా సర్వోన్నత మిగతా2లో...




# వెలిగొండతో కరువు ప్రాంత రైతులకు కొత్త వెలుగు

- సాగు,తాగునీరు, ప్రాంతీయ అభివృద్ధికి కొత్త అధ్యాయం
- వ్యవసాయ శాఖ మంత్రి అచ్చన్నాయుడు

# జగన్ రాకతో వెలిగొండకు గ్రహణం

**కూటమి వచ్చాకే పనులు పూర్తి: జలవనరుల మంత్రి నిమ్మల విమర్శలు**



**మార్కాపురం,ఆగస్టు 31:**వెలిగొండ ప్రాజెక్టు ప్రారంభోత్సవ సభలో గొడ్డలి పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ నిర్వాకాలను మంత్రి నిమ్మల రామానాయుడు కడిగిపారేశారు. వెలిగొండ పేరుతో జగన్ చేసిన మోసాన్ని సభలో ఆసాంతం వివరించారు. 2019-2024 మధ్య కాలంలో వెలిగొండ పేరుతో చేసిన దుర్మార్గాలను ఎండగట్టారు. టన్నెల్-2లో టన్నెల్ బోరింగ్ మిషన్ తీయడానికి కనీస ప్రయత్నం చేయకుండానే.. రూ.2 వేల కోట్లకు పైగా పనులు పెండింగ్‌లో ఉండగానే జాతికి అంకితమంటూ ఆనాడు జగన్ మిగతా2లో...

## దేశ జీడీపీ 7.8 శాతం వృద్ధి నమోదు

న్యూఢిల్లీ: 2026-27 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో భారతదేశ జీడీపీ 7.8 శాతం వృద్ధిని నమోదు చేసింది. 2025-26 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో నమోదైన 6.9 శాతం వృద్ధితో పోలిస్తే.. తాజా వృద్ధి రేటు భారత ఆర్థిక వ్యవస్థ పటిష్టతను మరోసారి చాటిచెప్పింది. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న అనిశ్చితి, చమురు ధరల్లో ఒడిదుడుకులు, సప్లై చైన్ సవాళ్లు ఉన్నప్పటికీ భారత్ ఇంతటి వృద్ధిని సాధించడం అసాధారణ విజయం. ఇది ప్రధాని మోదీ దూరదృష్టి, నిర్ణయాత్మక నాయకత్వం, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సమర్థవంతమైన విధానాలపై ప్రజలు, వ్యాపారవేత్తలకు ఉన్న విశ్వాసానికి నిదర్శనం. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఒడిదుడుకులను ఎదుర్కొంటున్నప్పటికీ.. భారత్ మాత్రం ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతోంది. అన్ని ప్రధాన రంగాల్లో ఆర్థిక వృద్ధి విస్తృతంగా కనిపించడం సానుకూల పరిణామం. వ్యవసాయం, అనుబంధ రంగాల్లో 3.6
శాతం వృద్ధి సాధించడంతో ప్రైమరీ సెక్టార్ (వ్యవసాయం, మత్స్యరంగం, మైనింగ్, అటవీ సంపద) సానుకూల వృద్ధిని సాధించింది.
అదే సమయంలో సెకండరీ సెక్టార్ (తయారీ, నిర్మాణ, విద్యుత్ రంగాలు) 8.6 శాతం, తృతీయ రంగం (రిటైల్ దుకాణాలు, బ్యాంకింగ్, విద్య, వైద్యం, రవాణా మొదలైనవి) 10 శాతం వృద్ధిని నమోదు చేయడం
గొప్ప విషయం. ముఖ్యంగా ఫైనాన్షియల్, రియల్ ఎస్టేట్, ఐటీ, ప్రొఫెషనల్ సర్వీసెస్ రంగాలు 12.1 శాతం వృద్ధిని నమోదు చేయడం భారత సేవా రంగం ఎంత పటిష్టంగా ఉందో తెలియజేస్తోంది. వ్యవసాయ రంగం దూసుకెళ్తున్న తీరు ఆశాజనకంగా ఉంది.

## భూభారతితో దశాబ్దాల భూసమస్యలకు చెక్



మహబూబాబాద్:రాష్ట్రంలో రైతులు, భూ యజమానులు ఎదుర్కొంటున్న దశాబ్దాల భూ సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ వారికి భరోసా కల్పిస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. భూ భారతి రీ-సర్వే ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపు తున్నామని తెలిపారు. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం నారాయణ పురంలో దాదాపు 60 ఏళ్లుగా పరిష్కారం కాని అసైన్డ్ భూముల సమస్యను భూ భారతి రీ-సర్వే ద్వారా పరిష్కరించి, 780 మంది రైతులకు 1,378 ఎకరాలకు సంబంధించిన భూ ఆ ధార్‌తో కూడిన పట్టా దార్ పాస్ బుక్కులను మంత్రి గారు పంపిణీ చేశారు. సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ.. తెలంగాణలో 125 ఏళ్ల క్రితం భూ సర్వే జరిగిందని, ఆ తర్వాత ఇంతవరకు సమగ్ర సర్వే జరగలేదని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నూ, ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన తర్వాత పదేళ్లు పాలించిన గత ప్రభుత్వం కూడా భూముల సమగ్ర సర్వేపై కనీసం ఆలోచన చేయలేదని విమర్శించారు. ÷ఎఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారి నాయకత్వంలో ప్రజాప్రభుత్వం ఏర్పడిన తర్వాత భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం విప్లవాత్మక సంస్కరణలకు శ్రీకారం చుట్టిందన్నారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి స్థానంలో భూ యజమానులకు అండగా నిలిచేలా భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చామని తెలిపారు. రాష్టాన్ని భూ వివాదాలు లేని తెలంగాణగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ సంకల్పమన్నారు. ÷-రతి అంగుళం భూమిని సర్వే చేసి, క్యూఆర్ కోడ్, మ్యాప్‌తో కూడిన పట్టాదార్ పాస్ బుక్కులను రైతులు, భూ యజమానులకు అందిస్తున్నామని చెప్పారు. నాలుగు రోజుల క్రితం తుంగతుర్తిలో 13 గ్రామాలకు చెందిన రైతులకు 3,400 ఎకరాలకు పట్టాలు అందించామని, ఇప్పుడు నారాయణపురంలో 780 మంది రైతులకు పట్టాలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఇవన్నీ భూభారతి ద్వారానే సాధ్యమవుతున్నాయని అన్నారు. నారాయణపురంలో ఇంకా తాతల కాలం నుంచి సాగు చేసుకుంటున్న సుమారు 150 ఎకరాల అసైన్డ్ భూమికి సంబంధించిన సమస్యను కూడా త్వరలో పరిష్కరించి రైతులకు న్యాయం చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ÷ాష్ట్రంలోని మారుమూల ప్రాంతాలకు సైతం సంక్షేమ పథకాలను అందిస్తున్నామని మంత్రి
తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ప్రతి అర్హుడికి న్యాయం చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. వచ్చే ఎన్నికల్లో ఇందిరమ్మ ఇళ్లు ఉన్న గ్రామాలు, వార్డుల్లోనే ఓట్లు అడుగుతామని అన్నారు.

## ప్రతిష్టాత్మకంగా ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్



హైదరాబాద్: ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ 2026ను ప్రతిష్టాత్మకంగా, విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశించారు. సమ్మిట్ ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా ముందస్తు ప్రణాళికతో ప్రతి అంశాన్ని పర్యవేక్షించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. సోమవారం ప్రజాభవన్‌లో వచ్చే డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో ప్రజా ప్రభుత్వం నిర్వహించే ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ -2026 ఏర్పాట్లపై ఉన్నతాధికారులతో డిప్యూటీ సీఎం సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశానికి సబ్‌కమిటీ సభ్యులు, ఐటీ?పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు తదితరులు హాజరయ్యారు. సమ్మిట్‌కు సంబంధించిన ప్రతి అంశాన్ని ఎప్పటికప్పుడు సమీక్షించి, అవసరమైన నిర్ణయాలు వేగంగా తీసుకునేలా ప్రజాభవన్‌లో ప్రత్యేకంగా వార్‌రూమ్ ఏర్పాటు చేయాలని భట్టి విక్రమార్క సూచించారు. రోజువారీగా ఏర్పాట్ల పురోగతిని పర్యవేక్షిస్తూ, వివిధ శాఖల మధ్య సమన్వయాన్ని ఈ వార్‌రూమ్ ద్వారా మరింత బలోపేతం చేయాలని అన్నారు. సమ్మిట్ నిర్వహణ కోసం ప్రత్యేక ఏర్పాట్ల కమిటీలను ఏర్పాటు చేసి, ప్రతి కమిటీకి సీనియర్ అధికారులను బాధ్యులుగా నియమించాలని ఆదేశించారు. అడ్వైజరీ కమిటీ, ఎగ్జిక్యూటివ్ కమిటీ, ఇన్విటేషన్ కమిటీ, హాస్పిటాలిటీ కమిటీ, ప్రోగ్రామ్ డిజైనింగ్ కమిటీ, మీడియా?కాంటాక్ట్ అండ్ కమ్యూనికేషన్ కమిటీ, ఎంఓయూ కమిటీ తదితర కమిటీలను ఏర్పాటు చేసి, సీనియర్ ఐఏఎస్ అధికారులకు బాధ్యతలు అప్పగించాలని సూచించారు. ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ 2026కు ప్రత్యేకమైన లోగోను రూపొందించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. అడ్వైజరీ, ఎగ్జిక్యూటివ్ కమిటీలను త్వరితగతిన ఏర్పాటు చేసి , వారితో సమావేశాలు నిర్వహించి సమ్మిట్ కార్యాచరణపై చర్చించాలని తెలిపారు. సమ్మిట్‌లో పాల్గొనే ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులకు తెలంగాణలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను సమర్థవంతంగా వివరించేలా కార్యక్రమ రూపకల్పన ఉండాలని సూచించారు. సమ్మిట్‌కు విస్తృత అంతర్జాతీయ, జాతీయ ప్రచారం కల్పించడంలో భాగంగా అక్టోబర్ మొదటి లేదా రెండో వారంలో దేశ రాజధాని ఢిల్లీలో క్ర్టగ÷న్ రైజర్ కార్యక్రమం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని భట్టి విక్రమార్క సూచించారు. విదేశీ దౌత్యవేత్తలు, కేంద్ర మంత్రులు, దేశంలోని వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న తెలంగాణ అధికారులు, ఇతర ప్రముఖులను ఈ కార్యక్రమానికి ఆహ్వానించేలా ప్రణాళిక సిద్ధం చేయాలని అన్నారు. ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్?2026పై ప్రింట్, ఎలక్ట్రానిక్, సామాజిక మాధ్యమాల్లో విస్తృత ప్రచారం నిర్వహించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు

## దక్షిణ మధ్య రైల్వే జీఎంతో సమావేశ సంజయ్ జాజు సమావేశం

హైదరాబాద్: రాష్ట్రంలో పురోగతిలో ఉన్న రైల్వే ప్రాజెక్టులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న అంశాలను త్వరితగతిన పరిష్కరించేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. సోమవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో రాష్ట్రంలోని వివిధ రైల్వే ప్రాజెక్టులకు సంబంధించిన అంశాలపై దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు వికాస్ రాజ్, నవీన్ మిట్టల్ తదితర ఉన్నతాధికారులతో సీఎస్ సమీక్షా సమావేశం నిర్వహించారు.

సందర్భంగా రాష్ట్రంలో రైల్వే ప్రాజెక్టుల పురోగతి, ప్రాజెక్టుల అమలులో ఎదురవుతున్న సమస్యలు, భూసేకరణ, వివిధ శాఖల నుంచి అవసరమైన పరిపాలనా అనుమతులు, రైల్వే ప్రాజెక్టుల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం అందించాల్సిన సహాయ సహకారాలు తదితర అంశాలపై సమగ్రంగా చర్చించారు. రైల్వే కనెక్టివిటీ రాష్ట్ర ఆర్థిక, పారిశ్రామిక, ప్రాంతీయ అభివృద్ధికి అత్యంత కీలకమని సీఎస్ పేర్కొన్నారు. పెండింగ్ అంశాలను వేగంగా పరిష్కరించి, రైల్వే ప్రాజెక్టుల పనులను నిర్దేశిత కాలవ్యవధిలో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను, జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్రంలో సుమారు రూ.50,870 కోట్ల అంచనా వ్యయంతో 17 రైల్వే ప్రాజెక్టులకు సంబంధించి 2,023 కిలోమీటర్ల మేర విస్తరణకు సంబంధించిన డీపీఆర్‌లను రైల్వే బోర్డుకు సమర్పించినట్లు అధికారులు సీఎస్‌కు వివరించారు.

## ధరణి కన్నా దరిద్రంగా భూభారతి

సిద్ధిపేట భూమి వివరాల కోసం బీఆర్‌ఎస్ హయాంలో తీసుకొచ్చిన ధరణి కంటే.. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతి ఇంకా దరిద్రంగా ఉందని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు మండిపడ్డారు. 22 ఏ తో దాదాపు 50 లక్షల మంది ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 22 ఏ జీవో రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం సిద్ధిపేట ఆర్డీఓ కార్యాలయం ఎదుట బీజేపీ మహాధర్నా నిర్వహించింది. ఈ ధర్నాలో మెదక్ ఎంపీ రఘునందన్ రావుతో కలిసి రామచంద్రరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ బీజేపీ చీఫ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అర్థం లేని విధానాల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తప్పు జరిగిందని ముఖ్యమంత్రి, రెవెన్యూ మంత్రి ఒప్పుకున్నారని గుర్తు చేశారు. తప్పును మాత్రం సరిదిద్దుకోవడం లేదంటూ కాంగ్రెస్ ప్రభుత్వంలోని పెద్దలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నాడు బీఆర్ ఎస్ అయినా.. నేడు కాంగ్రెస్ అయినా టైటిల్ మారింది తప్ప, దోపిడి విధానాలు మారలేదని వ్యంగ్యంగా అన్నారు. 03 సర్వే నెంబర్‌లో కేవలం రెండు ప్లాట్లు సమస్యల్లో ఉంటే వేలాది ఎ÷-లాట్లను నిషేధిత జాబితాలో చేర్చారని వివరించారు. అదే సర్వే నెంబర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇల్లు కూడా ఉందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఇల్లు మాత్రం 22 ఏ నుంచి బయటకు ఎలా వచ్చిందంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం 30 శాతం కమిషన్‌తో నడుస్తున్నదని ఎద్దేవా చేశారు. పేదల భూములు గుంజుకుని ప్రభుత్వం అమ్ముకుంటున్నదని విమర్శించారు. మ భూములు కాపాడండంటూ పేద రైతులు కన్నీరు పెట్టుకుంటున్నారని చెప్పారు. 22 ఏ నిషేధిత జాబితాపై శ్వేత పత్రం విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 22 ఏపై స్వతంత్ర సంస్థతో విచారణ జరపాలని ప్రభుత్వానికి సవాల్ విసిరారు. రైతుల కోసం బీజేపీ పోరాడుతుందని స్పష్టం చేశారు. వారి కోసం జైలుకైనా వెళ్తామని పేర్కొన్నారు. అసెంబ్లీ ప్రారంభమయ్యే లోపు ప్రభుత్వం 22ఏ రద్దుపై నిర్ణయం తీసుకోవాలని రేవంత్



రెడ్డి ప్రభుత్వానికి బీజేపీ చీఫ్ రామచందర్ రావు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతులకు, పేదలకు న్యాయం అన్నారని ఆ పార్టీ నేతలపై బీజేపీ ఎంపీ రఘునందన్ రావు మండిపడ్డారు. కానీ ఇప్పుడు పేదలు, రైతుల పరిస్థితి పెనంపై నుంచి పొయ్యిలో పడినట్లు అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. తప్పయింది సరి చేస్తామన్నారని చెప్పారని.. కానీ పేదలు ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ÷ఔములు విక్రయిస్తేనే రాష్టాభివృద్ధి అంటున్నారని రేవంత్ ప్రభుత్వ తీరుపై నిప్పులు చెరిగారు. భూమి విక్రయాలను గొప్పగా చెబుతున్నారని ఎద్దేవా చేశారు. 22 ఏ రైతుల భూమి మీద పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుకు కష్టం వస్తే తహశీల్దార్ ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారని తెలిపారు. భూభారతి తెస్తే రైతు కష్టం తీరుతుందని చెప్పారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి ఇల్లు, రెవెన్యూ మంత్రి భూములు కూడా 22 ఏలో పడ్డాయని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దరఖాస్తులు ఇప్పుడు ప్రజలకు చూపాలని డిమాండ్ చేశారు. గుంపు మేస్త్రి దరఖాస్తు బహిర్గతం చేయాలని సవాల్ విసిరారు. మీ భూములు ఏ దరఖాస్తులు లేకుండా 22 ఏలో నుంచి ఎలా తీసేస్తారని ఈ సందర్భంగా వారిని సూటిగా ప్రశ్నించారు. మరి రైతుల భూములు ఎందుకు తియడం లేదని వారిని సందేహం వ్యక్తం చేశారు.

## బాణాసంచా కర్మాగారంలో భారీ పేలుడు

లక్నో: ఉత్తర్‌ప్రదేశ్‌లోని కౌశాంబి జిల్లాలో సోమవారం మధ్యాహ్నం ఘోర అగ్ని ప్రమాదం జరిగింది. ఓ బాణసంచా కర్మాగారంలో భారీ పేలుడు సంభవించి 11 మంది మృతిచెందగా.. మరో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ దారుణ ఘటన పిప్రి పోలీస్ స్టేషన్ పరిధి మనోరి గ్రామంలో చోటుచేసుకుంది. మృతులను ప్రియాంజలి (5), ప్రవీణ్ సింగ్ (13), జహన్వి (12), ఆదిత్య (12), ఆదిత్య (8), రవి (8), అంజు (32), జ్ఞాన్ సింగ్ (40), విక్రమ్ సరోజ్ (35), అన్ష్ (6), నానా (4)గా పోలీసులు గుర్తించారు. మృతులంతా ఫ్యాక్టరీ చుట్టుపక్కల నివసిస్తున్న వారేనని అధికారులు తెలిపారు. సోమవారం మధ్యాహ్నం వేళ బాణసంచా కర్మాగారంలో ఒక్కసారిగా భారీ పేలుడు సంభవించింది. ఈ పేలుడు స్థానికంగా బీభత్సం సృష్టించింది. భారీ శబ్దంతో పేలుడు జరగడంతో ఫ్యాక్టరీ చుట్టుపక్కల ఇళ్లని పూర్తిగా ధ్వంసమయ్యాయి. తీవ్రంగా గాయపడిన 16 మందిని ప్రయాగ్‌రాజ్‌లోని ఎస్ఆర్ఎన్ ఆస్పత్రికి తరలించగా.. 11 మంది చికిత్సపొందుతూ మరణించారని జిల్లా మేజిస్ట్రేట్ అమిత్ పాల్ తెలిపారు. మరో ఐదుగురికి చికిత్స అందుతోందని ఆయన వెల్లడించారు. ఈ ఘటనలో మొత్తం 18 మందికి పైగా గాయపడినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి



చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. శిథిలాలను తొలగిస్తూ వాటి కింద చిక్కుకున్న వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదంపై ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తీవ్ర దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. 'కౌశాంబి జిల్లాలో ప్రమాదం తీవ్రంగా బాధించింది. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. గాయపడిన వారికి సరైన వైద్య చికిత్స అందేలా చూడాలని, బాధిత కుటుంబాలకు అన్ని విధాలా సహాయం అందించాలని స్థానిక అధికారులకు ఆదేశాలు జారీ చేశాం. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికీ రూ.2లక్షలు, గాయపడిన వారికి ఒక్కొక్కరికీ రూ.50 వేల చొప్పున ఆర్థిక సహాయం అందించాలని ఆదేశాలు జారీ చేశాం' అని ఎక్స్ వేదికగా పోస్టు చేశారు.


## బంగారు తెలంగాణ కాదు బహుజన తెలంగాణ కావాలి



నిజామాబాద్: తెలంగాణ కోసం కష్టపడ్డ తనను అన్యాయంగా బయటకు గెంటేశారని, ఎంతో కష్టపడి పార్టీ అధికారంలోకి వచ్చేలా చేసిన సొంత పార్టీలోనే నాకు స్థానం లేకుండా పోయిందని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. తాను ఏ తప్పూ చేయకున్నా తిహార్ జైలులో పెట్టారని అన్నారు. తండ్రిని బిడ్డను వేరుచేయడంలో ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డిదే మొదటి పాత్ర అని ఆమె దుయ్యబట్టారు. ఆయన శకుని పాత్ర పోషించినట్లు ఆరోపించారు. నిజామాబాద్‌లో నిర్వహించిన పాంచజన్య సభలో కవిత మాట్లాడుతూ కంటతడి పెట్టారు. హరీశ్‌రావునో, సంతోష్‌రావునో క్షమిస్తానేమో గానీ.. ప్రశాంత్‌రెడ్డిని మాత్రం క్షమించను. ఆయనకు నా ఉసురు తగులుతుంది. ప్రశాంత్‌రెడ్డిని కేసీఆర్ కుమారుడిలా చూసుకుంటే.. ఆయన మా మధ్య చిచ్చుపెట్టారు. కేసీఆర్ ప్రభుత్వం దిగిన రెండో రోజే ఆయన కాంగ్రెస్ పార్టీతో మాట్లాడారు. ఆ పార్టీలో చేరేందుకు సిద్ధమయ్యారు. నెల రోజులు అమెరికాలో ఉండి వేం నరేందర్‌రెడ్డితో సంప్రదింపులు చేశారని ఆరోపించారు. ప్రశాంత్‌రెడ్డికి ప్రజా జీవితం లేదు. ఆయన బాల్కొండ నుంచి పారిపోవాలి. ప్రశాంత్‌రెడ్డి వైఖరి పులిని చూసి నక్క వాతపెట్టుకున్నట్లుగా ఉంది. ఆయన మంత్రి కావడానికి నేను ఎంతో ప్రయత్నం చేశా. ప్రశాంత్‌రెడ్డి, జీవన్‌రెడ్డి, బాజిరెడ్డి, ఆనాటి బోధన్ ఎమ్మెల్యేను గెలిపించడానికి ఎంతో కష్టపడ్డాను. అయితే వారందరూ నన్ను పరాజితురాలిని చేశారు. నేను ఏం తప్పు చేశానని తిహాడ్ జైలులో పెట్టారు? నిజామాబాద్ జిల్లా కోడలిగా ఉద్యమం చేసిన నన్ను నాలుగేళ్లు ఈడీ, సీబీఐ వేధింపులకు గురిచేశాయి. చివరకు నేను ఏ తప్పూ చేయలేదని తేలింది. నన్ను ఎందుకోసం పార్టీ నుంచి బహిష్కరించారు? తెలంగాణ రక్షణ సేన.. పదవుల కోసం పెట్టిన పార్టీ కాదు.
కన్నీళ్లు పెట్టుకున్నానని నేను పిరికిదాన్ని అనుకోవద్దు అని కవిత చెప్పారు. ఈ గడ్డ బిడ్డగా ఇక్కడ మిమ్మలను చూడగానే భావోద్వేగంతో కన్నీళ్లు ఆగడం లేదన్నారు. కేసీఆర్ పెద్ద కొడుకుగా ప్రశాంత్ రెడ్డి చెప్పుకుంటారని.. కానీ, మహాభారతంలో శకుని వంటి వ్యక్తి ఆయనని మండిపడ్డారు. తెలంగాణ రాజకీయాల్లో కొత్త శక్తి రావాల్సిందేనని అన్నారు. నిజామాబాద్ జిల్లాలో తనకు మరోసారి అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు. 'నిజామాబాద్ కోడలిగా ఇక్కడ పని చేశా. నాకు మళ్లీ ఒక అవకాశం ఇవ్వండి. మీరే నా ధైర్యం' అని కవిత అన్నారు. రాజకీయాలు చేయాలనుకుంటే తాను ఎక్కడికైనా, ఏ పార్టీలోకైనా
వెళ్లగలనని, కానీ ప్రజల కోసం పనిచేయాలనే ఉద్దేశంతోనే రాజకీయాల్లో ఉన్నానని చెప్పారు. ఈ సందర్భంగా తనపై నమోదైన కేసులను ప్రస్తావిస్తూ కవిత భావోద్వేగానికి గురయ్యారు. ఎన్ని కేసులు పెట్టినా నేను తప్పు చేయలేదనే చెప్పా. నన్ను తీహార్ జైలులో ఎందుకు పెట్టారు?' అని కవిత ప్రశ్నించారు.
తాను కష్టాల్లో ఉన్నప్పుడు కనికరం చూపకుండా పార్టీ నుంచి వెళ్లగొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. నిజాయితీగా ఉన్నాను కాబట్టే బాధతో కన్నీళ్లు వస్తున్నాయని అన్నారు. తనను పిరికిదాన్ని అనుకోవద్దని హెచ్చరించారు. జైలులో ఉన్న సమయంలో తన అత్తగారు అండగా నిలిచారని కవిత గుర్తు చేసుకున్నారు.

## పదేళ్లలో అప్పులే తప్ప అభివృద్ధి ఏదీ

హైదరాబాద్: తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ పాలనపై సీఎం రేవంత్ రెడ్డి మరోసారి తీవ్ర విమర్శలు చేశారు. గతంలో 16 మంది ముఖ్యమంత్రులు కలిసి 60 ఏళ్లకు పైగా పాలించినా రాష్ట్ర అప్పులు రూ.70 వేల కోట్లుగా ఉండేవని, కేసీఆర్ మాత్రం తొమ్మిదేళ్ల పాలనలో అప్పులను భారీగా పెంచారని ఆరోపించారు. రూ.70 వేల కోట్ల అప్పును రూ.8.11 లక్షల కోట్లకు తీసుకెళ్లారని విమర్శించారు. ప్రస్తుతం ఆ అప్పులకు సంబంధించిన అసలు, వడ్డీ చెల్లింపుల కోసం ప్రతి నెలా భారీ మొత్తాన్ని కేటాయించాల్సి వస్తోందని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో చేసిన అప్పుల కారణంగా ఏడాదికి సుమారు రూ.90 వేల కోట్లు చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడిందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రం ఇలాంటి ఆర్థిక పరిస్థితుల్లో ఉన్న సమయంలోనే డిసెంబర్ 7న ప్రభుత్వం తమ చేతుల్లోకి వచ్చిందని తెలిపారు. గత ప్రభుత్వం తమపై భారీగా ఆర్థిక భారాన్ని మోపి వెళ్లిందని విమర్శించారు. రాష్ట్రాన్ని మూడు విభాగాలుగా విభజించి అభివృద్ధి చేస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రణాళికబద్ధంగా రాష్ట్రంలో మౌలిక వసతులు అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. మూసీ నదిపై మూసారాంబాగ్‌లో నిర్మించిన కొత్త వంతెనను ముఖ్యమంత్రి ప్రారంభించిన అనంతరం జరిగిన సభలో సిఎం మాట్లాడారు. అంబర్‌పేటలో ఏ కార్యాలయాలూ లేవు. పనుల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది. కొంచెం వర్షం వస్తే మూసారాంబాగ్ బ్రిడ్జి మునిగేది. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఎందుకు బ్రిడ్జి కట్టలేకపోయిందన్నారు. కానీ తాము రెండేళ్లలోనే వంతెనను పూర్తి చేశాం. ఊరి బయట పది కిలోమీటర్ల అవతల డబుల్ బెడ్ రూంలు కడితే ఇక్కడ ఉన్న వాళ్లకు అవి ఎలా ఉపయోగపడతాయి? అంబర్‌పేటలో 10 ఎకరాల్లో ఇందిరమ్మ ఇళ్లు కట్టించాలని నిర్ణయం తీసుకున్నాం. ఈ ప్రాంతంలో ప్రభుత్వ కార్యాలయాలు కట్టాలని కంకణం కట్టుకున్నాం. బతుకమ్మ కుంటను కబ్జా చేయడానికి ప్రయత్నం చేసింది ఎవరో తెలియదా? ఈరోజు బతుకమ్మ కుంట పేదలకు అంకితం అయింది. విమానం నుంచి పూలు చల్లిన ఎడ్ల సుధాకర్.. మళ్లీ బతుకమ్మ కుంటను ఆక్రమించాలని చూస్తున్నారు. ఆయన వెనుక ఉన్నదెవరో ఆలోచించాలన్నారు. హైడ్రాపై, నాపై ప్రతిపక్షాలు




ఆరోపణలు చేస్తున్నాయి. కబ్జాలు ఎవరు చేస్తున్నారో ప్రజలు ఆలోచించాలి. 2023 డిసెంబర్ 7న మీ ఆశీర్వాదం వల్ల ఇందిరమ్మ రాజ్యం, ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాయి. ప్రజా ప్రభుత్వం వచ్చి 1000 రోజులు పూర్తయింది. రేవంత్ రెడ్డిపై బురద చల్లడానికి కొన్ని అల్లరి మూకలు బయల్దేరాయి. చెరువుల్లో ఆక్రమణలు తొలగిస్తున్నామే తప్ప వాటిలో విల్లాలు, ఫామ్‌హౌస్‌లు మేం కట్టలేదని ఎద్దేవా చేశారు. మేం అధికారంలోకి వచ్చే నాటికి ఆర్థిక పరిస్థితి దివాలా తీసింది. ఏడో తేదీ వచ్చినా జీతాలు ఇవ్వలేని పరిస్థితి. రూ.70 వేల కోట్ల అప్పును.. 9 ఏళ్లలో రూ.8.11 లక్షల కోట్లకు చేర్చారు. 16 మంది సీఎంలు చేసిన అప్పు రూ.70 వేల కోట్లు. కేసీఆర్ ఒక్కరే రూ.8 లక్షల కోట్ల అప్పు చేశారు. ప్రభుత్వ ఉద్యోగులు మధ్య మధ్యలో నన్ను బెదిరిస్తున్నారు. మేం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఒక్కసారైనా ఒకటో తేదీనా జీతాలు ఇవ్వకుండా ఉన్నామా? ఆనాడు పరిపాలన ఎలా ఉందో.. నేడు ఏవిధంగా ఉందో ప్రభుత్వ ఉద్యోగులు ఆలోచించాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులపై కూడా రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. రిటైర్మెంట్ బకాయిల రూపంలో రూ.6 వేల కోట్లను వంద రోజుల్లో చెల్లించామని తెలిపారు.కేసీఆర్ హయాంలో నిలిచిపోయిన పీఆర్సీని తమ ప్రభుత్వం అమలు చేసిందన్నారు.ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు కార్పొరేట్ వైద్యం అందించే ఆరోగ్య భద్రత కార్డులను పునరుద్ధ రించామని చెప్పారు. ఆర్టీసీ కార్మికుల సంక్షేమం విషయంలోనూ తమ ప్రభుత్వం చర్యలు తీసుకుందని
రేవంత్ తెలిపారు. 32 నెలల్లో ఆర్టీసీకి రూ.11 వేల కోట్లు చెల్లించామని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నప్పటికీ ఆర్టీసీకి ఆర్థిక నష్టం రాకుండా ప్రభుత్వం డబ్బులు చెల్లిస్తోందని వివరించారు. గతంలో ఆర్టీసీ కార్మికులు చనిపోయినా పట్టించుకోలేదని కేసీఆర్‌పై విమర్శలు చేశారు. 2024 జనవరి 1 నుంచి ఇప్పటివరకు ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెలా ఒకటో తేదీన జీతాలు చెల్లిస్తున్నామని సీఎం అన్నారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు గతంలో ఆరు నెలల పాటు జీతాలు ఆలస్యమయ్యేవని, ఇప్పుడు ఐదో తేదీకే జీతాలు అందుతున్నాయని పేర్కొన్నారు. రిటైర్మెంట్ వయసు పెంపు, రూ.8 వేల కోట్ల బకాయిల భారాన్ని కూడా గత ప్రభుత్వం తమపై వదిలి వెళ్లిందని రేవంత్ రెడ్డి ఆరోపించారు.

భారత్ ప్రతినిధి
తెలుగు దిన పత్రిక
గుంటూరు
మంగళవారం, 01 సెప్టెంబర్ 2026 వార్తలు

# అణగారిన వర్గాల బాధిత కుటుంబాలను ఆదుకోవడంలో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం

## ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ



**చిలకలూరిపేట, 31 ఆగష్టు 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** చిలకలూరిపేట రోడ్డు ప్రమాద మృతుల కుటుంబాలను ఆదుకోవడంలో ప్రభుత్వం తీవ్రమైన నిర్లక్ష్యం ప్రదర్శించిందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పేర్కొన్నారు. క్షతగాత్రులకు వైద్యం అందించడంలో, మృతుల కుటుంబాలకు ఎక్స్.గ్రేషియా ప్రకటించే విషయంలో స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు వ్యవహరించిన తీరు సక్రమంగా లేదని పేర్కొన్నారు. ఈమేరకు మందకృష్ణ మాదిగ సోమవారం గుంటూరులో మీడియాతో మాట్లాడారు. చిలకలూరిపేట రోడ్డు ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు ప్రభుత్వం 10 లక్షల రూపాయల ఎక్స్.గ్రేషియా ప్రకటించడం శుభపరిణామం అని చెప్పారు. కొంత ఆలస్యం అయినప్పటికీ ఎట్టకేలకు ఆర్థిక సహాయం ప్రకటించారని తెలిపారు. ప్రమాదం చోటుచేసుకున్న 27వ తేదీన దిగ్భ్రాంతిని వ్యక్తం చేసిన ప్రకటన మాత్రమే వచ్చిందన్నారు. మృతుల కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆందోళన చేపట్టడం జరిగిందన్నారు. వర్గీకరణ అంశానికి చంద్రబాబు మద్దతు ఇచ్చారు కనుకనే కూటమి గెలుపు కోసం గత ఎన్నికల్లో ఎమ్మార్పీఎస్ కృషి చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో ప్రమాదాలు జరిగినప్పుడు వెంటనే సీఎం చంద్రబాబు పరిహారం ప్రకటించారని గుర్తుచేశారు. కానీ చిలకలూరిపేట రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు మాత్రం ఎక్స్.గ్రేషియా ప్రకటించే విషయంలో ఆలస్యం అయిందని తెలిపారు. చేయూత అందించే విషయంలో తేడా కనిపించిందని పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు కూడా సరిగా స్పందించలేదని అన్నారు. మృతుల కుటుంబాలు, క్షతగాత్రులతో ఆసుపత్రి నిండిపోతే కనీసం మంచినీళ్లు ఇవ్వడానికి ఒక్క అధికారి కూడా అందుబాటులో లేకుండా పోయారని ఆరోపించారు. చనిపోయిన వారు ఏ పార్టీకి చెందిన వారు అంటూ ఆరా తీయడం దారుణమని ధ్వజమెత్తారు. దళిత బాధితులు పట్ల నిర్లక్ష్యం చేయకుండా ప్రమాదం జరిగిన వెంటనే ఆదుకోవాలని కోరారు.

# విద్యార్థినులకు మెరుగైన మౌలిక వసతులు



విమెన్స్ కాలేజ్ జి +2 భవన నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో పెమ్మసాని

**గుంటూరు, 31 ఆగస్ట్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** స్థానిక గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ ఫర్ ఉమెన్స్ లో విద్యార్థినులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు రూ. 1.98 కోట్ల సి ఎస్ ఆర్ నిధులతో నిర్మించనున్న అదనపు తరగతి గదుల భవన నిర్మాణానికి కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ స్థానిక ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ తో కలిసి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 1942లో స్థాపించబడిన ఈ కళాశాలకు ఎంతో ఘనమైన చరిత్ర ఉందన్నారు. ప్రస్తుతం 2,500 మందికి పైగా విద్యార్థినులు విద్యనభ్యసిస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థినులకు ఈ కళాశాల ఎంతో ఉపయోగకరంగా ఉందని పేర్కొన్నారు. ప్రస్తుతం కళాశాలలో ఉన్న తరగతి గదులు విద్యార్థినుల సంఖ్యకు సరిపోకపోవడంతో అదనంగా 12 క్లాస్‌రూమ్‌లు అవసరమని కళాశాల ప్రిన్సిపాల్ జ్యోత్స్నా కుమారి కోరినట్లు తెలిపారు. ఈ అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని కోల్ ఇండియా నుంచి రూ.2 కోట్ల సి ఎస్ ఆర్ నిధులను సమీకరించినట్లు వెల్లడించారు. ఈ నిధులతో సుమారు 9,600 చదరపు అడుగుల విస్తీర్ణంలో జి +2 అంతస్తుల భవనాన్ని నిర్మించనున్నట్లు తెలిపారు. నిర్మాణాన్ని వేగంగా పూర్తి చేసి తదుపరి విద్యా సంవత్సరం నాటికి విద్యార్థినులకు అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులు, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో పాటు సి ఎస్ ఆర్ నిధులను సమన్వయం చేసుకుంటూ గుంటూరు ప్రాంతంలో అవసరమైన మౌలిక వసతులు, అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని డా. పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. కళాశాల అభివృద్ధికి సహకరిస్తున్న ప్రిన్సిపాల్, స్థానిక ఎమ్మెల్యే, కోల్ ఇండియా ప్రతినిధులకు డా. పెమ్మసాని చంద్రశేఖర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మొహమ్మద్ నజీర్, దేగల ప్రభాకర్, మాజీ డిప్యూటీ మేయర్ షేక్ సజీలా, కూటమి ప్రభుత్వ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మంచంలో జీవచ్ఛవంలా పడివున్న పేదలకు ప్రత్యేక కేటగిరిలో పింఛన్ మంజూరు చేయాలి : ఆళ్ళ హరి



**గుంటూరు, 31 ఆగస్ట్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** అనారోగ్య కారణాలతో , అనుకోని ప్రమాదాలతో మంచాలకే పరిమితమై జీవచ్ఛవంలా పడివున్న పేదలకు ప్రత్యేక కేటగిరి కింద పింఛన్ లు మంజూరు చేయాలని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరుగుతున్న ప్రజా గ్రీవెన్స్ లో డీ ఆర్ ఓ ఖాజావలికి అయన బాధితులతో కలిసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆళ్ళహరి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారథ్యంలోని కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందన్నారు. ఇప్పటి వరకు కేవలం సామాజిక పింఛన్ లకే లక్షా ముప్పై ఆరు వేల కోట్లు ఖర్చు చేసిందని తెలిపారు. ఈ నేపథ్యంలో పూర్తి అంగ వైకల్యం మరియు క్యాన్సర్ వంటి మహమ్మారిల బారిన పడి మంచాన పడి దీనావస్థలో ఉన్నవారిని ప్రత్యేకంగా ఆదుకోవాలని కోరారు. వ్యాధి గ్రస్థుల మందులకు సహాయకులకు కాస్త ఆర్థిక వెసులుబాటు కల్పించి వారికీ బాసటగా నిలవాల్సిన అవసరం ఉందని అధికారులను ఆళ్ళ హరి కోరారు.

# గ్రామ పంచాయతీల ఓటరు జాబితాపై గ్రామ సభలు నిర్వహించాలి



## జిల్లా కలెక్టర్ సి.యం. సాయికాంత్ వర్మ అధికారులకు ఆదేశం

**గుంటూరు, 31 ఆగస్ట్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** గ్రామ పంచాయతీల ఓటరు జాబితాపై గ్రామ సభలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సి.యం. సాయికాంత్ వర్మ ఆదేశించారు. వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సోమవారం సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ కేంద్రాల తుది ప్రచురణ సోమవారం,ఆగస్టు31 చేయడం జరిగిందన్నారు. ఎస్.సి, ఎస్.టి ఓటర్లకు సంబంధించి అభ్యంతరాలు ఉంటే సెప్టెంబర్ 2వ తేదీ నాటికి విచారణ పూర్తి చేయాలని ఆదేశించారు. ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాలు పట్ల ఈ నెల 3వ తేదీ నుండి 6వ తేదీ వరకు గ్రామ సభలు నిర్వహించాలని ఆదేశించారు. ఇందుకు ప్రత్యేక అధికారులను నియమిస్తున్నట్లు చెప్పారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఎటువంటి అసౌకర్యాలు ఉండరాదని అన్నారు. అసౌకర్యాలు ఉంటే అందుకు ఎం.పి.డి.ఓలు బాధ్యత వహిస్తారని స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల పట్ల ప్రజల సంతృప్తి పెరగాలని, ఇందుకు సేవలు అందించడంలో అధికారులు, సిబ్బంది శ్రద్ధ వహించాలని అన్నారు. శాఖల వారీగా సేవలు, లోపాలు గుర్తించి వాటిని సరిదిద్దాలని స్పష్టం చేశారు. ఉన్న వసతులు సక్రమంగా ఉపయోగించుకోవాలని ఆదేశించారు. విద్యార్థుల ఆధార్ – ఇ కెవైసి పూర్తి చేయాలని ఆదేశించారు. పట్టణ భూపరిమితి చట్టం కింద ఉన్న కేసులను శుక్రవారం నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. యానాది కులం చిన్నారులకు ఆధార్ త్వరితగతిన జారీ చేయుటకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రీన్ గుంటూరులో నాటిన ప్రతి మొక్క బ్రతకాలని స్పష్టం చేశారు. నియోజక వర్గాల, మండల ప్రత్యేక అధికారులకు వారు తనిఖీ చేయాల్సిన అంశాల పై యాప్ ను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందుతున్న అర్జీలు పక్కాగా, సంతృప్తికరంగా పరిష్కారం కావడానికి కృషి చేయాలనిఆదేశించారు. ఎస్.ఐ.ఆర్‌లో భాగంగా దాదాపు 75శాతం వరకు విచారణ పూర్తి అయిందన్నారు. మంగళగిరి, తాడికొండలలో ఇంకా వేగవంతం కావాలని స్పష్టం చేశారు. క్లెయిమ్ లను బూత్ స్థాయి అధికారుల వారీగా విచారణ చేపట్టి పూర్తి చేయాలని ఆదేశించారు. రీ సర్వే చేయడమే కాకుండా డేటా పక్కాగా నమోదు చేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ కె.మయూర్ అశోక్, జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజావలి, జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి వి.జ్యోతి బసు, ముఖ్య ప్రణాళిక అధికారి పి.శేష శ్రీ, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ వి.విజయ లక్ష్మి, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.శంకర్ పాల్గొన్నారు.

# 53 మందికి రూ.1.18 కోట్ల సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే నసీర్



**గుంటూరు, 31 ఆగస్ట్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** పేదల ఆరోగ్యాన్ని కాపాడేందుకు సీఎం రిలీఫ్ ఫండ్ రక్షణ కవచంలా నిలుస్తోందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. సోమవారం స్థానిక తూర్పు కార్యాలయంలో 53 మంది లబ్ధిదారులకు రూ.1.18 కోట్ల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా పేదల ఆరోగ్యాన్ని కాపాడుతున్నామని తెలిపారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఇప్పటి వరకు రూ.14 కోట్ల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందించామన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఆరోగ్య రంగాన్ని నిర్వీర్యం చేసి ప్రజల జీవితాలతో చెలగాటమాడారని విమర్శించారు. గుంటూరు ప్రభుత్వాస్పత్రిని పూర్తిగా నిర్లక్ష్యం చేశారన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గుంటూరు ప్రభుత్వాస్పత్రిని కార్పొరేట్ తలదన్నేలా తీర్చిదిద్దామని తెలిపారు. అన్ని విభాగాలను బలోపేతం చేస్తున్నామని, దాతలు ప్రభుత్వ సాయంతో మాతాశిశు ఆరోగ్యం కేంద్రాన్ని వంద కోట్లతో ప్రారంభించామని చెప్పారు. నియోజకవర్గంలో పేదలకు ఎలాంటి అనారోగ్యం వచ్చిన వెంటనే సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా చేయూతగా నిలుస్తున్నామని తెలిపారు. అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందుకున్న లబ్ధిదారులు మాట్లాడుతూ, సీఎం చంద్రబాబు నాయుడు పెద్ద కొడుకులా తమను ఆదుకుంటున్నారని చెప్పారు. ఎమ్మెల్యే నసీర్ ను సంప్రదించిన వెంటనే తమ పరిస్థితిని అర్థం చేసుకుని సాయం అందిస్తున్నారన్నారు.



**రూ.1.46 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నసీర్**

అభివృద్ధికి నూతన అధ్యాయం లిఖిస్తున్నామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. సోమవారం స్థానిక గుంటూరువారితోట, ఓల్డ్ క్లబ్ రోడ్డు, రైలుపేట రూ.1.46 కోట్లతో సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ, నియోజకవర్గంలో డ్రెయిన్లు, రోడ్లు, మంచినీటి పైపు లైన్ల నిర్మాణం వేగవంతంగా చేపడుతున్నామని తెలిపారు. గత వైసీపీ ఐదేళ్ల పాలనలో గుంటూరు తూర్పు నియోజకవర్గంలో అభివృద్ధి పదేళ్లు వెనక్కి వెళ్లిందని విమర్శించారు. ప్రధాన ప్రాంతాల్లో సైతం రోడ్ల నిర్మాణం చేపట్టిన పరిస్థితి ఏర్పడిందన్నారు. మారుమూల కాలనీలకు మంచినీళ్లు కూడా అందించలేదని మండిపడ్డారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నియోజకవర్గంలో అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో రూ.350 కోట్లతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించామని తెలియజేసారు.



# 20 ఏళ్ల పగ... 'చిన్న' దారుణ హత్య

## కేసును ఛేదించిన నగరపాలెం పోలీసులు 11 మంది అరెస్ట్.. మరో ముగ్గురి కోసం ముమ్మర గాలింపు..

**గుంటూరు, 31 ఆగస్టు 2026, భారత్ ప్రతినిధి :** రెండు దశాబ్దాల క్రితం నాటి వివాహేతర సంబంధ వివాదం, పాత కక్షల నేపథ్యంలో నగరంలో జరిగిన వ్యక్తి దారుణ హత్య కేసును నగరపాలెం పోలీసులు ఛేదించారు. ఈ హత్యతో సంబంధం ఉన్న 11 మంది నిందితులను అరెస్టు చేసినట్లు ఇన్‌ఛార్జి డీఎస్పీ టి. సీతారాం వెల్లడించారు. నగరపాలెం పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు.

**2006 నాటి హత్యకు.. పోలీసుల కథనం ప్రకారం..** మృతుడు పెండ్రాల చిన్న 20 ఏళ్ల క్రితం గుంటూరు కొండ వెంకటప్పయ్య కాలనీలో నివాసం ఉండేవాడు. ఆసమయంలో చిన్న భార్యతో పెండ్రాల వెంకన్న అనే వ్యక్తి వివాహేతర సంబంధం కొనసాగించాడు. ఈ వివాదం ముదిరి 2006లో వెంకన్నను చిన్న హతమార్చాడు. నాటి నుంచి వెంకన్న కుటుంబ సభ్యులు, బంధువులు చిన్నపై తీవ్రమైన కక్ష పెంచుకున్నారు.

**పథకం ప్రకారం దాడి.. 11 మంది అరెస్ట్**

పాత కక్షలతో రగిలిపోతున్న ప్రత్యర్థులు సమయం చూసి పథకం ప్రకారం చిన్నను దారుణంగా హత్య చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు రంగంలోకి దిగి దర్యాప్తు చేపట్టి, హత్యలో ప్రత్యక్షంగా, పరోక్షంగా పాల్గొన్న 11 మంది నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ?నిందితులందరిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు డీఎస్పీ తెలిపారు. పరారీలో ఉన్న మరో ముగ్గురి కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు ముమ్మరం చేశామని స్పష్టం చేశారు.

# వైసిపి పాలనలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనాలు నిర్లక్ష్యం

## ఆరోగ్య కేంద్రం శంకుస్థాపనలో పాల్గొన్న డా. పెమ్మసాని



**గుంటూరు, 31 ఆగస్ట్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** పెదనందిపాడులో స్థానిక ఎమ్మెల్యే బి. రామాంజనేయులుతో కలిసి 15వ ఆర్థిక సంఘ నిధులతో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర నూతన భవన నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమానికి గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ముఖ్యఅతిథిగా సోమవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలకు వైద్య సదుపాయాలు, ప్రసవ సదుపాయాలు, ప్రాథమిక చికిత్సలు అందుబాటులో ఉండే విధంగా ఒకటి పాయింట్ రూ. 1.93 కోట్ల నిధులతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణానికి ఎమ్మెల్యే తో కలిసి శంకుస్థాపన నిర్వహించడం జరిగిందన్నారు. జిజిహెచ్ వంటి జిల్లా ప్రధాన ఆసుపత్రిపై లోడ్ ఎక్కువ పడకుండా ఇలాంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ప్రజల సమస్యలకు ప్రధాన పరిష్కార మార్గంగా పనిచేసినప్పుడే గ్రామ గ్రామానికి వైద్య సదుపాయాలు అందుబాటులోకి వస్తాయి. గతంలో నిర్మించినటువంటి భవనం రూఫ్, స్లాబ్స్ సరిగా నిర్మాణం కాకపోవడం వలన అలాగే ఉప్పునీటి సమస్య కారణంగా భవన నిర్మాణం పటిష్టంగా ఏర్పాటు చేయకపోవడం జరిగింది. ఆ సమస్యకు ప్రత్యామ్నాయంగా ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి మేము శ్రీకారం చుట్టాము. ప్రజలు కూడా ఈ నిర్మాణంలో భాగస్వామ్యులు అయి ఈ నిర్మాణం మనది అనే భావనతో దగ్గరుండి పర్య వేక్షించి, నిర్మాణానంతరం కూడా నిర్వహణ విధానాన్ని గమనిస్తూ ఉండాలని తెలియజేశారు. ఎమ్మెల్యే రామాంజనేయులు మాట్లాడుతూ,గత వైసిపి పాలనలో ఇక్కడి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనం నిర్లక్ష్యానికి గురైంది. చిన్న చిన్న మరమ్మతులు ఉన్నాయని ప్రజలు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకున్న వాళ్ళు లేరు. చికిత్స నిమిత్తం వచ్చే రోగులకు ఉపయోగపడేలా సౌకర్యాలు కల్పించడంలో గత ప్రభుత్వం విఫలమైంది. దీంతో నూతన భవన నిర్మాణం అవసరం ఏర్పడింది. కాగా పెమ్మసాని చంద్రశేఖర్ చొరవతో ఈ భవనానికి రూ. 1.93 కోట్ల నిధులను సమకూర్చడం జరిగింది. అదేవిదంగా గుంటూరు ఛానల్ ఎక్స్టెన్షన్ రూ. 275 కోట్లు, గుంటూరు ఛానెల్ విస్తరణ పనులకుగానూ మరిన్ని కోట్లతో నిధులు సమకూర్చడంతో పనులు వేగంగా ముందుకు సాగుతున్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ కే. విజయలక్ష్మి పాల్గొన్నారు.

# సీఎం సార్.. మా డబ్బులు.. మాకు ఇవ్వండి

## ఏపీ జేఏసీ అమరావతి డిమాండ్




**గుంటూరు, 31 ఆగస్టు 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** మా డబ్బులు.. మాకు ఇవ్వండి సీఎం సార్.. అంటూ ఏపీ జేఏసీ అమరావతి ఉద్యోగులు సోమవారం గుంటూరులో ఉద్యోగులు ఆందోళన చేపట్టారు. గుంటూరు కలెక్టరేట్ లో నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమం లో సీఎం సార్.. మా డబ్బులు.. మాకు ఇవ్వండి అంటూ నినాదాలు చేస్తు ఉద్యోగులు ర్యాలీ గా వచ్చి కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు. కూటమి ప్రభుత్వం తమకు ఇవ్వవలసిన బకాయిలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. తమ జీతాల్లో ప్రభుత్వం వద్ద దాచుకున్న డబ్బులు మాత్రమే తాము అడుగుతున్నామని ఏపీ జేఏసీ అమరావతి గుంటూరు జిల్లా ఛైర్మన్ కిరణ్ కుమార్ అన్నారు. కిరణ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ తమకి రావాల్సిన పెండింగ్ డీఏలు విడుదల చేయాలన్నారు. కొందరు మంత్రులు ఏపీ జేఏసీ అమరావతి ఉద్యోగులను రెచ్చగొడుతుందని మాట్లాడడం సరైన విధానం కాదన్నారు.

# రాష్ట్రంలో 36 సాగునీటి ప్రాజెక్టుల పూర్తికి కూటమి ప్రభుత్వం సన్నద్ధం

## జలయజ్ఞం పేరుతో గత పాలకుల దోపిడీపై ఎమ్మెల్యే, టిడిపి పోలీట్ బ్యూరో సభ్యులు జ్యోతుల నెహ్రూ ధ్వజం




**కాకినాడ బ్యూరో, 31 ఆగస్టు 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి రైతాంగాన్ని ఆదుకోవడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ స్పష్టం చేశారు. సోమవారం కాకినాడ లో జిల్లా టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన రాష్ట్ర సాగునీటి ప్రాజెక్టుల స్థితిగతులు, పూర్తి చేయాల్సిన గడువులు, గత వైసిపి ప్రభుత్వ అవినీతిపై పలు కీలక విషయాలను వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా 36 ప్రాధాన్యతా ప్రాజెక్టులను ఎంపిక చేసి, వాటి పూర్తికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్ట మైన ప్రణాళికను సిద్ధం చేశారని ఆయన తెలిపారు. ఈ 36 ప్రాజెక్టుల మొత్తం అంచనా వ్యయం రూ. 78,135 కోట్లు కాగా, ఇప్పటివరకు రూ. 44,614 కోట్లు ఖర్చయ్యాయని, మిగిలిన రూ. 32,199 కోట్ల పనులను పూర్తి చేయడానికి షెడ్యూల్స్ ఖరారు చేశామన్నారు. ఇందులో భాగంగా పోలవరం ప్రధాన ప్రాజెక్టును మార్చి 2027 నాటికి, పూర్తి చేస్తామని అన్నారు. పోలవరం ఎడమ కాలువను అనకాపల్లి వరకు నేటితో పూర్తి చేసామని అన్నారు. వెలిగొండ ప్రాజెక్టు ఫేజ్-1ను సైతం ఆగస్టు 2026 నాటికి, చింతలపూడి లిఫ్ట్ ఇరిగేషన్ ఫేజ్-1ను జూలై 2027 నాటికి పూర్తి చేస్తామన్నారు. గోదావరి డెల్టా ఆధునికీకరణకు రూ. 3,000 కోట్లు కేటాయించి జూన్ 2028 నాటికి పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, అలాగే విజయవాడను ముంచెత్తిన బుడమేరుకు సంబంధించి మళ్లింపు కాలువ పనులను, కాటన్ బ్యారేజీ గేట్ల పనులను జూన్ 2027 నాటికి పూర్తి చేసి వరద ముప్పుకు శాశ్వత పరిష్కారం చూపుతామని ప్రకటించారు. ?రాష్ట్రంలో తీవ్రమైన ఎల్ నినో పరిస్థితులు ఉన్నప్పటికీ కృష్ణా, గోదావరి ఆయకట్టును కాపాడుకోగలిగామంటే అది ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుచూపు వల్లేనని ఆయన ప్రశంసించారు. ఎప్పటి నుంచో రైతులు ఆశగా ఎదురుచూస్తున్న పోలవరం ఎడమ కాలువ (లెఫ్ట్ మెయిన్ కెనాల్) పనులు 87 శాతం పూర్తయ్యాయని, ఈ కాలువ ద్వారా నీటి విడుదలకు సంబంధించి సెప్టెంబర్ 2వ తేదీన అనకాపల్లి వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబు పనులను లాంఛనంగా ప్రారంభించి "జలహారతి" ఇవ్వనున్నారని వెల్లడించారు.

ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాలకు అత్యంత కీలకమైన వెలిగొండ ప్రాజెక్టును 1996లోనే రూ. 10,200 కోట్ల అంచనాలతో చంద్రబాబు గారు ప్రారంభిస్తే, గత ఐదేళ్లలో జగన్ ప్రభుత్వం కేవలం రూ. 981 కోట్లు మాత్రమే ఖర్చు చేసి ఇప్పుడు ఆ ప్రాజెక్టు క్రెడిట్ తమదే అని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. జలయజ్ఞం పేరుతో గత పాలకులు సుమారు రూ. 43 వేల కోట్ల ప్రజాధనాన్ని దోచుకున్నారని ఈడీ నిర్ధారించిందని ఆయన గుర్తుచేశారు. రివర్స్ టెండరింగ్ ద్వారా రూ. 800 కోట్లు ఆదా చేశామని గొప్పలు చెప్పుకున్న జగన్.. ప్రాజెక్టు వద్దే ఉచితంగా దొరికే ఇసుకను తరలించడానికి 'ఎక్సవేషన్, లీడ్ అండ్ లిఫ్ట్' అనే పేరుతో అదే కాంట్రాక్టర్లకు ఆ డబ్బంతా తిరిగి దోచిపెట్టారని విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్ ప్రాజెక్టు కాలువలు తవ్వింది నిజమేనని, అయితే కేవలం పురుషోత్తపట్నం నుంచి ప్రత్తిపాడు వరకు మెత్తటి మట్టి ఉన్న చోట మాత్రమే తవ్వి ఆ మట్టిని గుట్టలుగా పోసి వందల కోట్లు జేబులో వేసుకున్నారని ఆరోపించారు. కష్టమైన కొండలు, గుట్టల ప్రాంతాలను కాలువల తవ్వకానికి పనికిరాకుండా గాలి కొదిలేశారని దుయ్యబట్టారు. ఎటువంటి ప్రణాళిక లేకుండా గత ప్రభుత్వం వదిలేసిన ప్రాజెక్టులకు తిరిగి జీవం పోస్తూ, రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసే దిశగా ప్రభుత్వం చిత్తశుద్ధితో అడుగులు వేస్తోందని స్పష్టం చేశారు. ?ఈ పత్రికా సమావేశంలో కాకినాడ జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాస్ బాబా పాల్గొన్నారు.

# చండ్రేడులో ఘనంగా అణగారిన వర్గాల యువత ఐక్యత మహాసమావేశం







**రాజమండ్రి బ్యూరో, 31 ఆగస్ట్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** అనపర్తి నియోజకవర్గం చండ్రేడు గ్రామంలో ఆదివారం ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ యువత ఐక్యత మహాసమావేశం అత్యంత ఉత్సాహ భరిత వాతావరణంలో ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి గ్రామ యువత భారీసంఖ్యలో హాజరైకార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ముఖ్య అతిథులుగా ఎం.ఆర్.పి.ఎస రాష్ట్ర అధ్యక్షులు ఉందిర్తి. సుబ్బారావు, జై భీమ్ ఫాలోవర్స్ రాష్ట్ర అధ్యక్షులు కొంగు. సందీప్ రాజ్ హాజరయ్యారు. అతిథులుగా అనపర్తి నియోజకవర్గ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చండ్రేడు గ్రామ నాయకులు మద్దిపూడి. సత్య నారాయణ, జై భీమ్ ఫాలోవర్స్ వైస్ ప్రెసిడెంట్ లక్ష్మణ్, చండ్రేడు ఎస్ సి యూత్ లీడర్ ఒడే జ్యోతి బాబు, గ్రామ నాయకులు కోరిమిల్లి భూదేవి, కోరిమిల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉందిర్తి సుబ్బారావు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల మధ్య ఐక్యత లోపించడం వల్లే మన హక్కులు మనకు దక్కడం లేదని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కలలుగన్న సమసమాజ స్థాపన కోసం యువతే ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

**కొంగు సందీప్ రాజ్ మాట్లాడుతూ** జై భీమ్ ఫాలోవర్స్ ఎల్లప్పుడూ అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడుతుందని, యువతలో చైతన్యం తీసుకురావడానికి ఇలాంటి సమావేశాలు ఎంతో అవసరమని తెలిపారు. విద్యతోనే జాతి అభివృద్ధి చెందుతుందని, ప్రతి ఒక్కరూ ఉన్నత చదువులు చదవాలని సూచించారు. మద్దిపూడి సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో యువత పాత్ర కీలకమని, అందరూ కలిసికట్టుగా ఉంటేనే గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించవచ్చని అన్నారు. అనంతరం కార్యక్రమానికి విచ్చేసిన నాయకులు మద్దిపూడి సత్తిబాబు, ఉందుర్తి సుబ్బారావు, కొంగు సందీప్ రాజ్,లక్ష్మణ్, జ్యోతి బాబు, జగదీష్ లను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ మహాసమావేశాన్ని రాజేష్, సత్తిబాబు, అంజి, లక్ష్మణ్, జాషువా లు అత్యంత ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేశారు.

# టి.జె.పి.యస్ కళాశాలలో సంస్కృత దినోత్సవం



**గుంటూరు, 31 ఆగస్ట్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** టి.జె.పి.యస్ కళాశాల సంస్కృత విభాగం మరియు సంస్కృతభారతీ వారు సంయుక్తంగా సంస్కృతదినోత్సవాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సభా ధ్యక్షులైన కళాశాల ప్రిన్సిపాల్ డా. బి.వి.హెచ్. కామేశ్వర శాస్త్రి మాట్లాడుతూ, మనభూమి వేదభూమి అని, దేశంలోని ప్రజల మధ్య ఐకమత్యాన్ని, జాతీయభావనను సంస్కృత భాషే తీసుకుని రాగలదన్నారు. విదేశీయులు సైతం సంస్కృత భాషపై మక్కువ చూపుతున్నారని అన్నారు. కళాశాల కార్యదర్శి కె.వి.బ్రహ్మం మాట్లాడుతూ, దేశ మంతా జరుగుతున్న సంస్కృత సప్తాహంలో సంస్కృత భాషపై వివిధ చర్చలు జరుగుతున్నాయన్నారు. ప్రజలకు సంస్కృతం పై ఆసక్తి పెరిగిందన్నారు. ముఖ్యవక్తగా విచ్చేసిన సంస్కృత భారతీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ పోలా సుబ్బారావు మాట్లాడుతూ, శ్రావణ పూర్ణిమను 1969 లో సంస్కృత దినోత్సవంగా ప్రకటించారని, 2000 లో శ్రావణ పూర్ణిమకు ముందు మూడురోజులు తరువాత మూడు రోజులు కలిపి సంస్కృత సప్తాహంగా (సంస్కృత దినోత్సవాలుగా) ప్రకటించారని అన్నారు. భారతదేశ ప్రతిష్టకు సంస్కృత భాష మరియు సంస్కృతి ఈ రెండూ మూ కారణాలన్నారు. సంస్కృతం జనభాష అయితే సంస్కృత విజ్ఞానం ప్రజలకు చేరుతుందని, అందుకు సంస్కృత భారతీ కృషి చేస్తుందన్నారు. మరొక ముఖ్యవక్తగా విచ్చేసిన సంస్కృత భారతీ జిల్లా పత్రాచార ప్రముఖులు జి.సులోచన మాట్లాడుతూ, సంస్కృత భారతీ అనే సంస్థ కృషి వలన దేశంలో సంస్కృతం మాట్లాడే గ్రామాలు ఏర్పడ్డాయన్నారు. సంస్కృత భారతీ 'దశదిన సంస్కృత సంభాషణ శిబిరం' అనే కార్యక్రమం ద్వారా సంస్కృతాన్ని ప్రజలకు చేరువ చేస్తుందని, జనభాషగా సంస్కృత భాషను చేయడానికి కృషి చేస్తుందన్నారు. విభాగాధిపతి డా.పి. దేవేంద్ర గుప్త మాట్లాడుతూ, మనం మన మూలాలను మరిచిపోతే మన అభివృద్ధి అందని ద్రాక్షే అవుతుందని, నేలవిడిచి సాము చేయటం సాధ్యం కాదని అన్ని భాషలకు తల్లియైన సంస్కృతాన్ని మరిచి పోరాదన్నారు. ఈ కార్యక్రమం డా. ఏ. అంజనీకుమార్ స్వాగతం తో మొదలై ఆర్. జయశైలజ ధన్యవాద సమర్పణతో ముగిసింది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డా.జె.వి. సుధీర్ కుమార్, జి.సురేష్ కుమార్, పి. సాయికళ తదితర అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో సంస్కృత సప్తాహంలో చివరిరోజున సంస్కృత దినోత్స వం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ బత్తుల ఉమాదేవి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆవిడ మాట్లాడుతూ, సంస్కృతం ప్రపంచ వ్యాప్తమైన భాష అని దీనిని అభ్యసించుట వలన సమస్త జ్ఞానాన్ని పొందగలమని చెప్పారు. సంస్కృత భారతి కార్యకర్త అబ్బరాజు ఉదయకిరణ్ సంస్కృతభాషలో అనేక కావ్యాలు అనంతమైన విజ్ఞనం ఇమిడి ఉన్నది అని విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో వివరించారు. ఈ కార్యక్రమంలో సంస్కృత అధ్యాపకులైన డా. యస్.వి.యస్.యల్ ఫణి కామేశ్వరి, కె. కృష్ణవేణి తెలుగు అధ్యాపకురాలు డా. ఎస్.భూలక్ష్మి, భౌతికశాస్త్ర అధ్యాపకులు యస్.సునీత, జి. సుచరిత మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

# బీసీలకు 34 శాతం రిజర్వేషన్స్ ను వైసీపీ అడ్డుకోవడం దుర్మార్గం

## జాతీయ బిసి బహుజన ఫ్రంట్ అధ్యక్షులు తాటికొండ నరసింహారావు



**గుంటూరు, 31 ఆగస్టు 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** స్థానిక ఎన్నికలలో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు తెస్తున్నది కూటమి ప్రభుత్వం ఐతే బీసీలను రాజకీయంగా ఎదగనీయ కుండా చేసేందుకు కుట్రలో భాగంగా వైసిపి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయటం అత్యంత దుర్మార్గం అని, ఏకంగా స్థానిక సంస్థల ఎన్నికలు ఆపేందుకు చేస్తున్న ప్రయ త్నాలు ప్రజలు గమనిస్తున్నారని బిసిల కు అన్యాయం చేసే వైనం సరైది కాదని జాతీయ బీసీ బహుజన ఫ్రంట్ అధ్యక్షు లు తాటికొండ నరసింహారావు అన్నారు. బీసీలకు 34% రిజర్వేషన్లు పై వైసీపీ కోర్టుకు వెళ్లి బీసీలకు అన్యాయం చేయాలనే ప్రయత్నం చెట్టు కొమ్మమీద కూర్చొని కొమ్మను నరుక్కోవడం లాంటిదని ఇది సరైన విధానం కాదని హేతువు పలికారు. వైసిపి అధికారంలో ఉన్నప్పుడు నాబీసీ నాఎస్సి నాఎస్టీ, నామైనార్టీ అని ప్రగల్బలు పలికి నేడు కూటమి ప్రభుత్వం ఇస్తున్న 34% బీసీ రిజర్వేషన్లను అడ్డుకోవడం ఏమాత్రం సమంజసం కాదని జాతీయ నరసింహారావు అన్నారు. గత వైసిపి ప్రభు త్వం 2019లో బీసీ రిజర్వేషన్ 24 శాతానికి తగ్గించటం ద్వారా అప్పట్లో 16800 మంది బీసీలకు అన్యాయం జరిగిందని వాపోయారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక జీవో నెంబర్ 76 తీసుకొచ్చి బీసీలకు అన్యాయం చేసిందన్నారు. 559, 560 జీవోల ద్వారా బీసీ రిజర్వేషన్స్ 34 శాతం నుండి 24. 15 శాతానికి తగ్గించిన ఘనత వైసీపీ కి దక్కుతుందన్నారు. బీసీలకు అన్యాయం చేయటానికి ప్రయత్నం చేస్తే రాబోవు ఎన్నికలలో బీసీల సత్తా ఏమిటో కూడా తెలియ చెప్పడానికి బీసీ ప్రజలు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్థానిక బీసీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో అద్దంకి రవీంద్రనాథ్ కొండూరు అంకమ్మరావు ఎంఎస్‌వి సుబ్బారావు మార్టూరు వీరరాఘవులు తదితరులు పాల్గొన్నారు.

# ఏఎన్ఐయూలో జెట్రోతో కీలక సహకార సమావేశం



**గుంటూరు, 31 ఆగస్ట్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో జపాన్ ఎక్స్టెర్నల్ ట్రేడ్ ఆర్గనైజేషన్ (జెట్రో)తో సహకార సమావేశం నిర్వహించారు. వీసీ ఆచార్య కంచర్ల గంగాధర్రావు, రెక్టార్ ఆచార్య రామినేని శివరాం ప్రసాద్, రిజిస్ట్రార్ ఆచార్య సింహాచలం, జెట్రో ప్రతినిధులు పాల్గొన్నారు. జపాన్లో విద్య, ఉద్యోగ అవకాశాలపై సెమినార్లు, జాబ్ఫెయిర్లు నిర్వహించడంతో పాటు విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

# బీజేపీ కార్యాలయం వద్ద కాంగ్రెస్ నేతల హడావుడి..

## ఖండించిన జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు



**గుంటూరు, 31 ఆగస్ట్ 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** బిజెపి కార్యాలయంలో ఎవరూ లేని సమయం చూసి కార్యాలయం దగ్గరకు వచ్చి హడావుడి చేసిన కాంగ్రెస్ నేతలను హెచ్చరిస్తున్న జిల్లా అధ్యక్షులు చెరుకూరు తిరుపతిరావు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ కాంగ్రెస్ పార్టీ గత 60 సంవత్సరాలుగా ఈ దేశాన్ని పరిపాలించి అభివృద్ధి చేయకుండా అవినీతి అక్రమాల లో కూరుకుపోయిన ఈ పార్టీ ప్రధానమంత్రి మోడీ పై అనుచిత వ్యాఖ్యలు చేయటం సిగ్గుమాలిన చర్య అని అన్నారు. గత నెల రోజుల క్రితం బీహార్లో మల్లికార్జునకి దేశ ప్రధాని నరేంద్ర మోడీ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన సందర్భంగా అక్కడ ఉన్న బిజెపి కార్యకర్తలు ఆ యొక్క సభా ప్రాంగణాన్ని శుద్ధి చేయడం జరిగింది. నెలరోజుల క్రితం జరిగిన విషయాన్ని ఇప్పుడు గుర్తు తెచ్చుకొని బిజెపి జిల్లా కార్యాలయం దగ్గర హడావుడి చేయటం ఎంతవరకు సమంజసం అని అన్నారు. మేము మీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం దగ్గరకు వచ్చి దాడి చేయడం గనక జరిగితే మీరు నామరూపాలు లేకుండా పోతారని మిమ్మల్ని హెచ్చస్తున్నామన్నారు. ఇకనైనా బుద్ధిగా మసులు కోకపోతే రానున్న రోజుల్లో మీకు తగిన గుణపాఠం తెలియజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఇతర నాయకులు పాల్గొన్నారు.

# లాలుపురం లో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి తిరునామ శంఖుచక్రాల ప్రతిష్టా మహోత్సవం





**లాలుపురం, 31 ఆగస్టు 2026, భారత్ ప్రతినిధి న్యూస్ :** గుంటూరు రూరల్ మండలం, లాలుపురం గ్రామంలో ఆధ్యాత్మికతకు, భక్తి విశ్వాసాలకు ప్రతీకగా నిలిచే శ్రీ వెంకటేశ్వర స్వామి వారి తిరునామ శంఖుచక్రాల ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో, వేదమంత్రోచ్చారణల నడుమ అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే డా. బూర్ల రామాంజనేయులు పాల్గొన్నారు. ఈ పవిత్ర మహోత్సవం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు, వేదమంత్రోచ్చారణలు, మంగళహారతులు నిర్వహించారు.అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.శ్రీ వెంకటేశ్వర స్వామివారి దివ్య ఆశీస్సులు ప్రత్తిపాడు నియోజకవర్గ ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలి. ప్రతి ఇంటా ఆనందం, ప్రతి కుటుంబంలో ఆరోగ్యం, ప్రతి హృదయంలో భక్తి, ప్రతి గ్రామంలో శాంతి నెలకొనాలి అని ఎమ్మెల్యే రామాంజనేయులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, భక్తులు, స్థానిక ప్రజలు మరియు తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ప్రజల కోసం బలమైన వేదిక నిర్మించబోతున్నా

## కోమటిరెడ్డి బ్రదర్స్ అంటే వైఎస్ టీమ్

## రాష్ట్ర రాజకీయాల్లో త్వరలో భారీ మార్పులు
## కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్ :** రాష్ట్ర రాజకీయాల్లో భారీ మార్పులు రాబోతున్నాయా? వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో పోటీ చేస్తుందా? మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆ పార్టీలో చేరి తెలంగాణ ఆధినేతగా ఎదగను న్నారా ? అంటే .. వైఎస్ఆర్ ఐటీ ప్రతినిధులకు తాజాగా ఇచ్చిన ట్విటర్ స్పేస్లో చేసిన సంచలన వ్యాఖ్యలుపరిశీలిస్తే రాజగోపాల్ రెడ్డి త్వరలోనే కాంగ్రెస్ను వీడే అవకాశాలు ఉన్నాయనే అనుమానాలే వ్యక్తమవుతు న్నాయి. ఈ హ్యాండిల్ లో పాల్గొన్న ఆయన రాష్ట్రంలో రాజకీయాన్ని వ్యాపారంగా చూసే పరిస్థితి ఉందని, అలాంటి నేతలకు భవిష్యత్తు ఉండదని చేసిన వ్యాఖ్యలు రకరకాల ఊహాగానాలకు తెరలేపాయి. మంత్రి పదవి దక్కక కొన్ని రోజులుగా అసంతృప్తిగా ఉన్న ఆయన వైఎస్ రాజశేఖరరెడ్డి తనకు ఆదర్శమని ఆయన అందించిన పాలన స్వర్ణయుగం ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందు కు కృషి చేస్తానని చేసిన సంచలన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీ యాల్లో సంచలనం సృష్టించాయి. ఇటీవల కాలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనపై వరుస విమర్శలు గుప్పిస్తున్న రాజగోపాల్ రెడ్డి ట్విట్టర్ స్పేస్లో చేసిన వ్యాఖ్య లు ఆసక్తికరంగా మారాయి. త్వరలో రాష్ట్ర రాజకీయాల్లో భారీ మార్పు రాబోతోందని ఈ వేదికగా ఆయన వెల్లడించడం విశేషం. రాష్ట్రంలో ప్రజా సమస్యలు పూర్తిగా పక్క దారి పడుతున్నాయని, అందుకు బలమైన మార్పు అవసరమని, ఈ మార్పులో తన పాత్ర కీలకంగా ఉంటు ందని తేల్చి చెప్పడంతో ఇది హాట్ టాపిక్గా మారింది.

### సంక్షేమ వ్యవస్థలు దెబ్బతిన్నాయి

రాష్ట్రంలో సంక్షేమ వ్యవస్థలు తీవ్రంగా దెబ్బతిన్నా యని, విద్యా రంగానికి ఎంతో కీలకమైన ఫీ రీయింబర్స్ మెంట్ బకాయిలను కూడా ప్రభుత్వం చెల్లించలేని దయనీయ స్థితలో ఉందని ధ్వజమెత్తారు. రాజకీయాన్ని కేవలం వ్యాపారంగా మార్చుకుని, పైసలు సంపాదించ డమే ధ్యేయంగా వచ్చిన వాళ్లు రాజకీయాల్లో శాశ్వతంగా నిలబడలేరని పరోక్షంగా అధికార పార్టీపై నిప్పులు చెరిగారు. రైతు బంధు లాంటి పథకాల ద్వారా ప్రభుత్వం ఒక చేతితో రైతులకు ఆర్థిక సాయం అందిస్తున్నట్లు నటిస్తూనే, మరో చేతితో గల్లీ గల్లీలో ఉన్న బెల్ట్ షాపుల ద్వారా మద్యం విక్రయాలుపెంచి అడబ్బును ప్రజల నుంచి దారుణంగా లాగేసుకుంటోందని నిప్పులు చెరిగారు. కోమటిరెడ్డి బ్రదర్స్ అంటే వైఎస్సార్ టీం అంటారని... ఈ రోజు తాము ఈ స్థాయిలో ఉన్నామంటే రాజశేఖర రెడ్డే ప్రధాన కారణమని.. తాము ఎప్పటికీ ఆయన పట్ల అభిమానంతోనే ఉంటామని, తమకు కుటుంబ సభ్యుడిలా అండగా నిలిచారని గుర్తు చేసుకున్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రాజకీయాలు స్పష్టమైన మార్పు దిశగా పయనిస్తాయని, రాజకీయాల్లో పెను మార్పులు తీసుకువచ్చి పేదవారికి అండగా ఉండాలని భావిస్తున్నా నని,అవసరమైతే నిజాయితీపరులు శాసనసభలో అడుగుపెట్టేందుకు తన వంతు కృషి చేస్తానని వెల్లడిం చారు. ఈ మార్పులో నా పాత్ర అత్యంత కీలకంగా ఉండబోతోంది. డబ్బుల కోసం రాజకీయాలు చేయడానికి వచ్చిన వాళ్ళు శాశ్వతంగా ఉండలేరు అని హెచ్చరించారు. అలాంటివారు డబ్బులే కావాలనుకుమంకుంటే వ్యాపారం చేసుకోవచ్చని హితవు చెప్పారు.

# వచ్చే మార్చి నాటికి లక్ష ఉద్యోగాల భర్తీ

## రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి వెల్లడి

**మహబూబాబాద్,ఆగస్ట్31 :** వచ్చే మార్చి నాటికి రాష్ట్రంలో లక్ష ఉద్యోగాలను భర్తీ చేస్తామని రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి ప్రకటించారు. అలాగే వారానికి ఒక ఉద్యోగ నోటిఫికేషన్ విడుదలయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని వేం నరేందర్ రెడ్డి తెలిపారు. తమ ప్రభుత్వం ఉద్యోగాల భర్తీ విషయంలో ప్రత్యేక దృష్టి సారించిందని చెప్పారు. ఉద్యోగాల భర్తీకి సంబంధించి నిరుద్యోగులకు వరుసగా అవకాశాలు కల్పించనున్నట్లు వెల్లడించారు. మానుకోటలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోలీస్ ఉద్యోగాల ఉచిత శిక్షణ శిబిరంలో రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. వచ్చే డిసెంబర్లో మరోసారి పోలీస్ ఉద్యోగాల నోటిఫికేషన్ విడుదల చేస్తామని ఆయన ప్రకటించారు. పోలీస్ ఉద్యోగాల భర్తీని మూడు విడతల్లో చేపట్టనున్నట్లు తెలిపారు. పోలీస్ శాఖలో ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న అభ్యర్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. తమ ప్రభుత్వం చేస్తున్న పనులను ప్రజలకు వివరించడంలో వెనుకంజలో ఉందని వేం నరేందర్ రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో తమవాళ్లు కొంత వెనుకబడ్డారని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగ నియామక పరీక్షలకు సంబంధించిన అనేక ప్రశ్నపత్రాల లీకేజీలు జరిగాయని ఆయన గుర్తు చేశారు. చివరకు జిరాక్స్ సెంటర్లలో కూడా ప్రశ్నపత్రాలు లభించే పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. ప్రస్తుతం ఉద్యోగ నియామక పక్రియలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

# నర్స్ హత్య కేసులో నిందితుడి అరెస్ట్

## అత్యాచారం జరిగినట్లు పోస్ట్ మార్టమ్ నివేదిక వెల్లడి

**హైదరాబాద్,ఆగస్ట్31 :** తుక్కుగూడ నర్సు హత్య కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. నర్స్పై అత్యాచారం జరిగినట్లు పోస్టుమార్టం నివేదికలో వెల్లడైంది. నిందితుడు సనావుల్లా కూడా అత్యాచారం చేసినట్టు అంగీకరించాడు. దీంతో పోలీసులు రేప్ సెక్షన్ కింద కేసును నమోదు చేయనున్నారు. ఓ ప్రైవేటు ఆసుపత్రిలో నర్సుగా పనిచేస్తున్న యువతి శనివారం అనుమానాస్పద స్థితిలో మరణించిన విషయం తెలిసిందే. రాఖీ పండగ సందర్భంగా తోటి నర్సులందరూ స్వగ్రామాలకు వెళ్లగా.. హాస్టల్లో ఒంటరిగా ఉన్న యువతి హత్యకు గురైంది. దీంతో పహాడీ షరీఫ్ పోలీసులు దర్యాప్తు చేపట్టి.. ఆసుపత్రి సమీపంలోని కార్ల మెకానిక్ షాపులో పని చేస్తున్న సనావుల్లా ఈ నేరానికి పాల్పడినట్టు గుర్తించారు. కిటికీ నుంచి నిందితుడు హాస్టల్లోకి ప్రవేశించినట్టు తెలుస్తోంది. అత్యాచారాన్ని నర్సు అడ్డుకోవడంతో.. సనావుల్లా ఆమెను హత్య చేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది. తుక్కుగూడలోని ప్రైమ్ కేర్ ఆస్పత్రిలో నర్సుగా పనిచేస్తున్న యువతి హత్య కేసులో పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేశారు. సీసీటీవీ ఫుటేజ్, ఇతర ఆధారాల ఆధారంగా బిహార్కు చెందిన సనావుల్లా ఖాన్ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆస్పత్రి సమీపంలోని మెకానిక్ షాపులో పనిచేస్తున్న అతడే ఈ దారుణానికి పాల్పడినట్లు పోలీసులు నిర్ధారణకు వచ్చారు. శిరీష ఉంటున్న గది కిటికీకి గ్రిల్స్ లేకపోవడంతో అదే మార్గం ద్వారా సనావుల్లా లోపలికి ప్రవేశించినట్లు పోలీసులు గుర్తించారు. అనంతరం ఆమెపై లైంగిక దాడికి ప్రయత్నించాడు. అయితే శిరీష నిందితుడిని ప్రతిఘటించి కేకలు వేయడంతో ఆమె అరుపులు బయటకు వినిపించకుండా చేసేందుకు గొంతు నులిమి హత్య చేసినట్లు పోలీసుల విచారణలో తేలింది. హత్య అనంతరం నిందితుడు అక్కడి నుంచి తప్పించుకునేందుకు ప్రయత్నించాడు. అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో మెకానిక్ షాపు యజమానికి ఫోన్ చేసిన సనావుల్లా.. తనకు పెట్రోల్ కావాలని అడిగినట్లు పోలీసులు గుర్తించారు. హత్య విషయం బయటకు రాకముందే అక్కడి నుంచి వెళ్లిపోయేందుకు అతడు ప్రయత్నించినట్లు అనుమానిస్తున్నారు. మరోవైపు శిరీష మృతదేహం బయటపడిన తర్వాత పోలీసులు ఘటనాస్థలంలో దర్యాప్తు ప్రారంభించారు. డాగ్ స్క్వాడ్తో తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలోనూ సనావుల్లా అక్కడే ఉన్నాడు కూడా.. అంతేకాదు, పోలీసులను అక్కడ ఏం జరిగిందని ప్రశ్నించడం కోసమెరుపు. అయితే తనిఖీల్లో భాగంగా.. జాగిలం మెకానిక్ షాపు వద్దకు వచ్చి ఆగడంతో పోలీసులకు అనుమానం వచ్చింది. దీంతో సనావుల్లాను అదుపులోకి తీసుకుని విచారించారు. సీసీటీవీ ఫుటేజ్, ఇతర ఆధారాలను పరిశీలించిన అనంతరం అతడిని ప్రశ్నించగా చివరకు హత్య చేసినట్లు అంగీకరించినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనలో అతడితో పాటు మరెవరైనా ఉన్నారా? హత్యకు ముందస్తు ప్రణాళిక ఉందా? అనే కోణాల్లోనూ దర్యాప్తు కొనసాగుతోంది.

# నంది ఎవరో, పంది ఎవరో ప్రజలకు తెలుసు..

**మాట నిలబెట్టుకున్నదెవరో వంచకులెవరో?**

**రాష్ట్ర ప్రజలు అన్నీ గమనిస్తూనే ఉన్నరు**

**కేసీఆర్ లెక్క రాష్ట్రాన్ని నడుపడం.. వెయ్యి జన్మలెత్తినా నీ వల్ల కాదు**

**ముందు వెయ్యి రోజుల్లో ఏం చేసినవో చెప్పు రేవంత్**

**కేసీఆర్పై వ్యాఖ్యలకు క్షమాపణలు చెప్పాలి:హరీశ్**

**కేసీఆర్ను ఎన్ని తిట్టినా తెలంగాణ చరిత్ర నుంచి ముద్రను చెరుపలేవు**



హైదరాబాద్, ఆగస్టు 31 : రేవంత్రెడ్డీ.. ఎవరు మాట ఇచ్చి నిలబెట్టుకున్నారో, ఎవరు నమ్మించి నయవంచన చేశారో రాష్ట్ర ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. నువ్వు మాట్లాడిన నంది ఎవరో.. పంది ఎవరో వారికి తెలుసు.. నువ్వు అన్న మాటలకు సమాధానం నీ వెయ్యి రోజుల పాలనే తేటతెల్లం' అని మాజీ మంత్రి హరీశ్రావు పేర్కొన్నారు. మైక్ దొరికిన ప్రతిసారీ కేసీఆర్పై అక్కసు వెళ్లగక్కడం దుర్మార్గం అని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. ఎన్ని అబద్ధాలు ప్రచారం చేసినా, ఎన్ని విమర్శలు గుప్పించినా తెలంగాణ చరిత్ర నుంచి కేసీఆర్ పేరును, ప్రజల గుండెల్లోంచి ఆయన ముద్రను చెరిపివేయడం ఎవరి తరమూ కాదు అని పేర్కొన్నారు.

పదేండ్లపాటు సాగునీరు, నిరంతర విద్యుత్, రైతుబంధు, సంక్షేమం, సమగ్ర మౌలిక వసతులతో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలిపిన దార్శనికుడు కేసీఆర్ లాంటి మహానేతపై నోరుపారేసుకోవడం సీఎం రేవంత్కు సులభమే కావచ్చు, కానీ ఆయనలా తెలంగాణ కోసం నిబద్ధతతో పనిచేయడం, రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడుపడం వెయ్యి జన్మలెత్తినా అతడి వల్ల కాదని తేల్చిచెప్పారు. సోమవారం మూసారాంబాగ్ హైలెవల్ బ్రిడ్జ్ ప్రారంభోత్సవ సభలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్పై ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి చేసిన వ్యక్తిగత విమర్శలపై హరీశ్రావు ఎక్స్ వేదికగా తీవ్రంగా స్పందించారు.

సందర్భమేదైనా కేసీఆర్పై వ్యక్తిగత దూషణలకు దిగడం వల్ల రేవంత్ స్థాయి ఏమాత్రం పెరుగదని గుర్తుంచుకోవాలని హితవు పలికారు. పైగా ఒక ముఖ్యమంత్రి సీట్లో కూర్చొని ఇలాంటి దిగజారుడు వ్యాఖ్యలు చేయడం రేవంత్ రాజకీయ కుసంస్కారం, ఆలోచనా దౌర్భాగ్యం ప్రజలకు మరింత స్పష్టంగా అర్థమవుతున్నదని పేర్కొన్నారు. 'ముఖ్యమంత్రిగా ప్రజల కష్టాలను పట్టించుకోవాలి.. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి.. కానీ నీ వైఫల్యాలను ప్రశ్నిస్తున్న ప్రజల దృష్టిని మళ్లించేందుకు ప్రతిసారీ కేసీఆర్పై నిందలు మోపడం, దుర్భాషలాడడం నీ ఏకైక అజెండాగా మార్చుకోవడం సిగ్గుచేటు. తెలంగాణ అస్తిత్వం కోసం ప్రాణాలను పణంగా పెట్టి, ఉద్యమాన్ని ఉధృతం చేసి, ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించి పెట్టిన ఉద్యమ రథసారథి కేసీఆర్ గురించి అని గుర్తుపెట్టుకో' అంటూ దుయ్యబట్టారు. రేవంత్రెడ్డి డైవర్షన్ రాజకీయాలను తెలంగాణ సమాజం నిశితంగా గమనిస్తున్నదని చెప్పారు.

### రేవంత్.. వెయ్యి రోజుల్లో చేసిందేంది?

రేవంత్రెడ్డి.. ఇంతకీ వెయ్యి రోజుల పాలనలో ఏం సాధించావో ప్రజలకు సమాధానం చెప్పాలని అని హరీశ్రావు సూటిగా ప్రశ్నించారు. 'ఆరు గ్యారెంటీల పేరిట ఇచ్చిన హామీల అమలు ఎకడికి పోయింది? రైతుబంధు, పూర్తిస్థాయి రుణమాఫీ, మహిళలకు సంక్షేమం, నిరుద్యోగ భృతి లాంటి అనేక వాగ్దానాలపై ప్రజలు రోడ్లెకి నిలదీస్తున్నారు. హైడ్రా పేరుతో పేదల గూళ్లను కూల్చివేయడం, మూసీ ప్రాజెక్టుల పేరుతో సాగిస్తున్న వివాదాలు, భూముల వ్యవహారాలపై వెల్లువెత్తుతున్న ప్రజాందోళనలకు నీ దగ్గర జవాబు ఉందా? ఈ ప్రజా సమస్యలపై సమాధానం చెప్పలేక, ప్రతిరోజూ కేసీఆర్ను దూషిస్తే నీ పాలనా వైఫల్యాలు మరుగున పడిపోవు.. కేవలం తిట్లతో ప్రజల కడుపు నిండదు, విమర్శలతో వ్యవస్థాగత సమస్యలు పరిషారం కావు..' అనే విషయాన్ని గుర్తుంచుకోవాలని సూచించారు. ఇప్పటికైనా ఈ చిల్లర మాటలు, డైవర్షన్ రాజకీయాలు బంద్ చేసి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంపై నిజాయితీగా దృష్టిపెట్టాలని హితవు పలికారు. కేసీఆర్పై చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకొని, బేషరతుగా క్షమాపణ చెప్పాలని హరీశ్రావు డిమాండ్ చేశారు.

# అడ్డగోలుగా అవినీతికి పాల్పడిన బీఆర్ఎస్

**పదేళ్ల దోపిడీ డబ్బును.. ఇప్పటికీ లెక్కపెడుతున్నారు**

**కాంగ్రెస్ వైఫల్యాలను ఎందుకు ప్రశ్నించడంలేదు?**

**ప్రశాంత్రెడ్డికి నా ఉసురు తగులుతుంది**

**హరీశ్రావు, సంతోష్రావును క్షమిస్తానేమోగానీ..**

**నా తండ్రితో ఎడబాపిన ప్రశాంత్రెడ్డిని క్షమించను**

**ఏ తప్పూ చేయకున్నా పార్టీ నుంచి పంపించారు**

**నిజామాబాద్ సభలో కంటతడి పెట్టిన కవిత**



**నిజామాబాద్, ఆగస్టు 31 :** బంగారు తెలంగాణ పేరుతో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్.. అడ్డగోలుగా అవినీతికి పాల్పడిందని తెలంగాణ రక్షణసేన (టీఆర్ఎస్) అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. పదేళ్లలో దోచుకున్న డబ్బులను ఆ పార్టీ నాయకులు ఇప్పటికీ లెక్కపెడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రధాన ప్రతిపక్షంగా ప్రశ్నించాల్సిన బీఆర్ఎస్ మౌనంగా ఎందుకు ఉందని ప్రశ్నించారు. అవినీతి కారణంగా కాంగట్రసతో ఆ పార్టీ మిలాఖత్ అయిందన్నారు. సోమవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో టీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పాంచజన్య సంకల్ప సభలో కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పదేళ్లు బీఆర్ఎసకు అధికారం ఇస్తే రూ.లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరంతో నిజామాబాద్లో ఒక్క ఎకరానికి కూడా నీళ్లు ఇవ్వలేదని విమర్శించారు. ఆ పార్టీ హయాంలో నాలుగు ఇళ్లే బంగారుమయం అయ్యాయన్నారు. తన తండ్రితో తనను ప్రశాంత్రెడ్డి ఎడబాపారని కవిత ఆరోపించారు. ఆయనకు తన ఉసురు తగులుతుందన్నారు. హరీశ్రావు, సంతోష్రావును క్షమిస్తానేమోగానీ ప్రశాంత్రెడ్డిని జీవితంలో క్షమించనని అన్నారు. బీఆర్ఎస్ అధికారం కోల్పోయిన రెండో రోజే ప్రశాంత్రెడ్డి కాంగ్రెస్లో చేరేందుకు ప్రయత్నించారని తెలిపారు. 'బీజేపీ ఎంపీ అరవింద్ సైతం కాంగ్రెస్ నేత కేసీ వేణుగోపాల్ను కలిసారట' అని కవిత చెప్పారు. ఆడబిడ్డ కష్టాల్లో ఉంటే అక్కున చేర్చుకోవాల్సిన పుట్టిటోంళ్లే కుట్రచేసి తరిమేశారని కవిత ఆరోపించారు. మెట్టినింట అత్తమామలు కన్నకూతురిలా కడుపులో పెట్టి చూసుకున్నారంటూ భావోద్వేగానికి గురయ్యారు. ఏ తప్పూ చేయకపోయినా తనను తిహాడ్ జైల్లో పెట్టారని, నాలుగేళ్లు ఈడీ, సీబీఐతో ఇబ్బందులు పెట్టారని తెలిపారు. అయినా తాను ధైర్యం కోల్పోలేదని, దారి తప్పలేదని అన్నారు. తాను ఏ తప్పూ చేయలేదని సుప్రీంకోర్టే స్వయంగా చెప్పిందని, దేశంలో ఎప్పుడూ లేనిధంగా సీబీఐ ఆఫీసర్ పైనే విచారణ చేయాలని తీర్పు చెప్పిందని గుర్తు చేశారు. తనను పార్టీ నుంచి ఎందుకు తీసేశారో అర్థం కావడంలేదని, సొంతూరుకు వచ్చాక ఆపుదామనుకున్నా కన్నీళ్లు ఆగడంలేదంటూ కవిత కంటతడి పెట్టారు. పదవుల కోసమే అయితే ఏ పార్టీలోకి అయినా వెళ్లవచ్చని, ప్రజల జీవితాల్లో మార్పు కోసమే పంతం పట్టి పార్టీ పెట్టానన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులవుతున్నా..ఒక్క హామీ కూడా అమలు చేయలేదని ఆరోపించారు. ప్రతిపక్ష పార్టీగా బీఆర్ఎస్ నిద్రపోతోందని, వారి నైజాన్ని ప్రజలకు తెలియజేయాలన్నారు. రేవంత్రెడ్డి ఎన్నికలు వచ్చినపుడు దేవుళ్లపై ఒట్లు వేస్తారని, ఆ తర్వాత తిట్లు మొదలుపెడతారని విమర్శించారు.

# దేశ జీడీపీ 7.8 శాతం వృద్ధి నమోదు

## అంతర్జాతీయ వ్యతిరేకతల మధ్య వృద్ధిరేటు
## హర్షం వ్యక్తం చేసిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



**న్యూఢిల్లీ,ఆగస్ట్31 :** 2026–27 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో భారతదేశ జీడీపీ 7.8 శాతం వృద్ధిని నమోదు చేసింది. 2025–26 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో నమోదైన 6.9 శాతం వృద్ధితో పోలిస్తే.. తాజా వృద్ధి రేటు భారత ఆర్థిక వ్యవస్థ పటిష్టతను మరోసారి చాటిచెప్పింది. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న అనిశ్చితి, చమురు ధరల్లో ఒడిదుడుకులు, సప్లై చైన్ సవాళ్లు ఉన్నప్పటికీ భారత్ ఇంతటి వృద్ధిని సాధించడం అసాధారణ విజయం. ఇది ప్రధాని మోదీ దూరదృష్టి, నిర్ణయాత్మక నాయకత్వం, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సమర్థవంతమైన విధానాలపై ప్రజలు, వ్యాపారవేత్తలకు ఉన్న విశ్వాసానికి నిదర్శనం. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఒడిదుడుకులను ఎదుర్కొంటున్నప్పటికీ.. భారత్ మాత్రం ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతోంది. అన్ని ప్రధాన రంగాల్లో ఆర్థిక వృద్ధి విస్తృతంగా కనిపించడం సానుకూల పరిణామం. వ్యవసాయం, అనుబంధ రంగాల్లో 3.6 శాతం వృద్ధి సాధించడంతో ప్రైమరీ సెక్టార్ (వ్యవసాయం, మత్స్యరంగం, మైనింగ్, అటవీ సంపద) సానుకూల వృద్ధిని సాధించింది.

అదే సమయంలో సెకండరీ సెక్టార్ (తయారీ, నిర్మాణ, విద్యుత్ రంగాలు) 8.6 శాతం, తృతీయ రంగం (రిటైల్ దుకాణాలు, బ్యాంకింగ్, విద్య, వైద్యం, రవాణా మొదలైనవి) 10 శాతం వృద్ధిని నమోదు చేయడం

గొప్ప విషయం. ముఖ్యంగా ఫైనాన్షియల్, రియల్ ఎస్టేట్, ఐటీ, ప్రొఫెషనల్ సర్వీసెస్ రంగాలు 12.1 శాతం వృద్ధిని నమోదు చేయడం భారత సేవా రంగం ఎంత పటిష్ఠంగా ఉందో తెలియజేస్తోంది. వ్యవసాయ రంగం దూసుకెళ్తున్న తీరు ఆశాజనకంగా ఉంది. ఎల్నినో వంటి వాతావరణ సవాళ్లు ఉన్నప్పటికీ గతేడాదితో సమానంగా సాగు ఉండటం సానుకూల పరిణామం. రానున్న రెండో, మూడో త్రైమాసికాల్లో వ్యవసాయ రంగం మరింత మెరుగైన పనితీరును కనబరిచి దేశ ఆర్థిక వృద్ధికి మరింత బలం చేకూర్చుతుందనే విశ్వాసం కలుగుతోంది. 2026–27 తొలి త్రైమాసికంలో 7.8 శాతం జీడీపీ వృద్ధిని సాధించడం 'గొప్ప విజయం'. ఈ ఘనత సాధించడం వెనుక 140 కోట్ల మంది భారతీయుల సమిష్టి కృషి ఉంది.

ఇంతటి వృద్ధి చేయడంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న బలమైన, సుస్థిర ఆర్థిక విధానాలు, సంస్కరణలకు ఇది నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు. ప్రధాని మోదీ చెప్పినట్లు.. దేశం ఆర్థిక ఇబ్బందుల్లో ఉందని పదేపదే దుష్ప్రచారం చేస్తున్న వారి కలలు కల్లలయ్యాయి. ప్రపంచవ్యాప్తంగా అస్థిర పరిస్థితులు ఉన్నప్పటికీ భారత్ మళ్లీ వికసించింది. దేశాన్ని, ప్రభుత్వాన్ని, భారత ఆర్థిక వ్యవస్థను నిరంతరం కించపరిచేందుకు ప్రయత్నిస్తున్న వారికి ఈ జీడీపీ గణాంకాలు గట్టి సమాధానం. భారత ప్రగతిని తక్కువ చేసి చూపించే వారికి ఇదొక గట్టి చెంపదెబ్బ. ప్రజలు.. రాజకీయ విమర్శల కంటే వాస్తవాలనే విశ్వసిస్తారు. ఈ ఫలితాలే ఇందుకు నిదర్శనం. మౌలిక సదుపాయాల కల్పన, తయారీ రంగం, వ్యవసాయం, సేవలు, పెట్టుబడులు, డిజిటలైజేషన్, వ్యాపార సౌలభ్యం వంటి రంగాల్లో మోదీ ప్రభుత్వం కొనసాగిస్తున్న సంస్కరణలు దేశాన్ని వేగవంతమైన అభివృద్ధి దిశగా నడిపిస్తున్నాయి. ఇది ఒక్క త్రైమాసికంలో సాధించిన వృద్ధి మాత్రమే కాదు. 2047 నాటికి దేశాన్ని వికసిత్ భారత్గా తీర్చిదిద్దాలన్న ప్రధాని మోదీ సంకల్పానికి ఇది మరో బలమైన ముందడుగు. భారత్ ఎదుగుతోంది, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతోంది, ఈ జోరును ఆపడం ఎవరి వల్లా కాదు' అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

# ఉక్రెయిన్‌తో యుద్ధానికి ముగింపు పలకండి

**రష్యా అధ్యక్షుడికి మోడీ విజ్ఞప్తి**

**ఒకే కారులో మోడీ, పుతిన్ ప్రయాణం**

**మాపై అమెరికా పోరును ఆపించండి**

**ప్రధానికి ఇరాన్ అధ్యక్షుడి అభ్యర్థన**

**పుతిన్‌తో చైనా అధ్యక్షుడి భేటీ**

**రష్యా-చైనా మధ్య వీసా రహిత జర్నీకి ఓకే**

**బిష్కెక్లో ఎస్సీఓ నేపథ్యంలో ప్రపంచ నేతల కీలక భేటీలు**



**బిష్కెక్:** కిర్గిజెన్లో షాంఘై సహకార సంస్థ సదస్సు సందర్భంగా కిర్గిజాస్తాన్ రాజధాని బిష్కెక్లో ప్రధాని నరేంద్ర మోడీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ద్వైపాక్షిక భేటీ జరిపారు. ఉక్రెయిన్ సంఘర్షణను శాంతియుతంగా పరిష్క రించే ప్రయత్నాలన్నింటికీ భారత్ మద్దతు ఇస్తుందని, ఇలాగే కొనసాగిస్తుందని సంయుక్త ప్రకటనలో మోడీ చెప్పారు. అంతులేని యుద్ధం నుంచి యుద్ధాంతం వైపు వెళ్లాలని ప్రధాని పేర్కొన్నారు. ఈ యుద్ధం త్వరగా మ-ుగియాలనేది మానవాళి కోరిక అని అన్నారు. గత సమావేశంలో పుతిన్ పరిస్థితిని వివరంగా చెప్పారని, భారత్ శాంతియుత మార్గా లన్నింటికీ మద్దతు ఇస్తుందని చెప్పారు. అన్ని సమస్యలను శాంతియుతంగా పరిష్కరించాలని భారత్ వాదిస్తుందని, అది మానవాళికి అవసరమని అన్నారు. యుద్ధంలో గడిపిన ప్రతి రోజు మానవాళిని వెనక్కి వెడుతుందని, శాంతి వైపు వేసిన ప్రతి అడుగు కొత్త ఆశను నింపుతుందని మోడీచెప్పారు. గాంధీ భూమి, బుద్ధ భూమి ఒకే సందేశం ఇస్తాయ ని, అది శాంతి మార్గమని అన్నారు. గతేడాది పుతిన్ భారత పర్యటన విజయవంతమైందని, ఆర్థిక సంబంధాలు బలపడ్డాయని పేర్కొన్నారు. రక్షణ, వాణిజ్యం, మౌలిక సదు పాయాలు, పర్యాటకం విషయాలు చర్చలో వచ్చాయి. 2025 లో ఇరు దేశాల మధ్య పర్యాటక మార్పిడి 16 శాతం పెరిగిం దని సమాచారం. సెప్టెంబర్లో న్యూఢిల్లీలో జరిగే బ్రిక్స్ సదస్సుకు పుతిన్ న్ను భారత్ ఆహ్వానించింది.

## ఒకే కారులో మోడీ, పుతిన్ ప్రయాణం

బిష్కెక్లో ద్వైపాక్షిక భేటీ పూర్తయిన తర్వాత మోడీ, పుతిన్ ఆరవ ప్రపంచ నోమాడ్ గేమ్స్ ప్రారంభోత్సవానికి ఒకే కారులో వెళ్లారు. నోమాడ్ గేమ్స్ ప్రారంభోత్సవం స్థానిక సమయం రాత్రి 9 గంటలకు బిష్కెక్ అరేనాలో జరిగింది. భారత్ 87 మంది బృందంతో పాల్గొంటోంది. వీరిలో 73మంది క్రీడాకారులు ఉన్నారు. మోడీ, పుతినగతంలోకూడా ఒకే వాహనంలో ప్రయాణించారు. 2025లో చైనా తియాన్జిన్ సదస్సు తర్వాత పుతిన్ జరస్ సెనాట్ కారులో, తర్వాత ఢిల్లీలో టయోటా ఫార్చ్యూనర్ లో కలిసి వెళ్లారు. బిష్కెక్లో కూడా భేటీ తర్వాత నోమాడ్ గేమ్స్కు కలిసి వెళ్లడం ఆ సన్నిహిత సంబంధాన్ని చూపించింది.

## అమెరికా పోరు ఆపండి: ఇరాన్



షాంఘై సహకార సంస్థ సదస్సు సందర్భంగా కిర్గిజాజన్లో ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ ప్రధాని నరేంద్ర మోడీని కలిసి యుద్ధం నుంచి పక్షాలను దూరం చేసేందుకు భారత విస్తృత దౌత్య సంబంధాలను వాడాలని కోరారు. ఫి బ్రవరిలో పశ్చిమాసియా యుద్ధం మొదలైన తర్వాత ఇద్దరి మధ్య తొలిసారిగా భేటీ జరిగింది. ఇరాన్ ప్రకటన ప్రకారం పెజెష్కియాన్ ఇటీవలి యుద్ధంలో భారత్ ఇచ్చిన మద్దతుకు కృతజ్ఞత తెలిపారు. ప్రాంతంలో, ప్రపంచంలో భారత స్థానం, సామర్థ్యాలు, రెండు దేశాల చారిత్రక, సాంస్కృతిక బంధాలను ప్రస్తావించి, వివిధ పక్షాలతో ఉన్న సంప్ర దింపులను వాడి యుద్ధం, రక్తపాతం నుంచి సంభాషణ. ఒప్పందం వైపు తీసుకెళ్లాలని అభ్యర్థించారు. అమెరికా దౌత్య మార్గాలకు బదులు యుద్ధ మార్గం ఎంచుకుందని ఆయన ఆరోపించారు. యుద్ధం ఇరాన్కు, ప్రాంతానికి, మానవాళికి లాభం కాదని చెప్పారు. ఇటీవలి కష్టకాలంలో ఇరాన్తో సహ కారం, సంప్రదింపులు కొనసాగించామని మోడీ చెప్పారు. పెజెష్కియాన్ను శాంతి ప్రియుడిగా అభివర్ణించి, శాంతి ప్రయత్నాల్లో పాత్ర పోషించ గలరని అన్నారు. కొందరికి యుద్ధం కొనసాగడంలో లాభం ఉందని అంగీకరిస్తూ, శాంతి కోసం ప్రయత్నాలు పెంచాలని, చివరకు శాంతి, భద్రత నెలకొంటాయని నమ్మకం వ్యక్తం చేశారు. లారక్ ద్వీపంపై అమెరికా దాడి చేసిన మరుసటి రోజు బేటీ జరిగింది. వాణిజ్య వైవిధ్యం, చాబహార్, నావికుల భద్రత కూడా చర్చలో వచ్చాయి. దీర్ఘకాల స్నేహాన్ని బలోపేతం చేస్తామని, వాణిజ్య సంబంధాలను విస్తరిస్తామని మోడీచెప్పారు. ఆంక్షల ప్రభావాన్ని తగ్గించి రాజకీయ, ఆర్థిక, శాస్త్ర, సాంస్కృతిక సహకారం పెంచేందుకు సిద్ధమని పెజెష్కియాన్ పేర్కొన్నారు.

## చైనా-రష్యా మధ్య నో వీసా జర్నీకి సై

షాంఘై సహకార సంస్థ సదస్సు సందర్భంగా కిర్గిజెన్ రాజధాని బిష్కెక్లో చైనా అధ్యక్షుడు జీ జిన్ పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సోమవారం భేటీ అయి, రెండు దేశాల మధ్య వీసా రహిత ప్రయాణ విధానాన్ని శాశ్వతం చేయడంపై చర్చించారు. అంతర్జాతీయ, ప్రాంతీయ అంశాలపై కూడా అభిప్రాయాలు పంచుకున్నారు. రష్యా ప్ర భుత్వ సంస్థ టాస్ ప్రకారం చైనా వైపు సాధ్యమని, ఉ పయోగకరమని భావిస్తే వీసా రహిత విధానాన్ని శాశ్వతం చేయడానికి, కలిసి పనిచేయడానికి రష్యా సిద్ధమని పుతిన్ " చెప్పారు. ఈ ఏడాది మొదటి ఆరు నెలల్లో పర్యాటక ప్రవాహం 43 శాతం పెరిగిందని పేర్కొన్నారు. చైనా పౌరులు 30 రోజుల వరకు వీసా లేకుండా రష్యాలో ఉండేందుకు. సెప్టెంబర్ 14,2026 వరకు అనుమతించే ఆదేశాన్ని డిసెంబర్ 1. 2025న పుతిన్ జారీ చేశారు. ఇది పరస్పర సూత్రంపై ఉంది. చైనా ముందుగానే రష్యన్లకు ఇలాంటి ఏర్పాటు చేసింది. తర్వాత ఇరుపక్షాలు 2027 చివరి వరకు పొడిగించాయి. వ్యూహాత్మక మార్గదర్శకత్వం, ఉమ్మడి ప్రయత్నాలతో చైనా, రష్యా సంబంధాల పునాది మరింత బలపడుతుందని, పురోగతి స్థిరంగా ఉంటుందని, భవిష్యత్తు

మరింత వెలుగులో ఉంటుందని జిన్సెంగ్ చెప్పారు. నేపాల్- చైనా సరిహద్దు వరదల్లో మృతులకు సంతాపం ప జీతిన్ తెలిపారు. ఉక్రెయిన్ అంశం కూడా ప్రస్తావనకు వచ్చిందని క్రెమ్లిన్ చెప్పింది. ఈ ఏడాది ఇద్దరి మధ్య జరిగిన రెండో ప్రత్యక్షభేటీ ఇది.

# ఢిల్లీలో మరో 'నిర్భయ' కాండ

**కదులుతున్న బస్సులో ఇంటర్ విద్యార్థినిపై సామూహిక అత్యాచారం**

**అఘాయిత్యానికి పాల్పడిన కండక్టర్, డ్రైవర్**

**తల్లి చీవాట్లతో అలిగి బంధువుల ఇంటికి బయల్దేరిన యూపీకి చెందిన విద్యార్థిని**

**గమ్యస్థానానికి ముందే బస్సు దిగిన బాలిక**

**మాయమాటలు నమ్మి మరో బస్సులోకి.. దాంట్లోనే దారుణం**

**నిందితులు ఇద్దరినీ అరెస్టు చేసిన పోలీసులు ఆగస్టు 4న ఘటన.. ఆలస్యంగా వెలుగులోకి**



**న్యూఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీలో మరో 'నిర్భయ' తరహా దారుణం చోటుచేసుకుంది. 16 ఏళ్ల ఓ బాలికపై ఇద్దరు దుండగులు నడుస్తున్న బస్సులో లైంగిక దాడికి పాల పాల్పడ్డారు. ఈ ఘటన ఆగస్టు 4వ తేదీన జరిగినప్పటికీ.. వివరాలు సోమ వారం వెల్లడయ్యాయి. ఉత్తరప్రదేశ్లోని మెయిన్పురికి చెందిన 11వ తరగతి విద్యార్థిని.. తల్లి తిట్టిందన్న కోపంతో ఇల్లు వదిలి, ఢిల్లీ శివార్లలోని నోయిడా సెక్టార్ 63లో ఉండే తమ బంధువుల ఇంటికి బస్సులో బయల్దేరింది. చీకటి, దానికితోడు వర్షం కురు-స్తుండటంతో ఆ బాలిక తాను దిగాల్సిన ప్రాంతాన్ని గుర్తించలేక, రాత్రి 9 గంటల సమయంలో సెకార్ 63 చేరుకోకముందే బస్సు నుంచి దిగేసింది. అక్కడి నుంచి వాళ్ల బంధు వుల ఇల్లు మరో 25 కి.మీ.ల దూరం ఉ ండటంతో... ఎలా వెళ్లాలా అని ఆలోచిస్తూ అక్కడే ఉ ండిపో యింది. ఇంతలో ఓ స్లీపర్ బస్సు వచ్చి ఆమె ముందు ఆగింది.. దాంట్లో ఉన్న కండక్టర్ తాము నోయిడా సెక్టార్ 63 వైపే వెళ్తున్నామని చెప్పటంతో, ఆ బాలిక బస్సు ఎక్కింది. బస్సులో డ్రైవర్, కండక్టర్ తప్ప ఎవరూ లేరు. బస్సు బయలేరిన కొంతసేపటికి, కండక్టర్ ఆమెతో అసభ్యంగా ప్రవర్తిస్తూ లైంగి కదాడి జరిపాడు. ఆ తర్వాత డ్రైవర్ కూడా దారుణా నికి పాల్పడ్డాడు. ఇదంతా బస్సు కదులుతుండగానే జరిగింది. స్లీపర్ బస్సు కావటంతో కిటికీలకు ఉన్న తెరల వల్ల.. లోపల జరుగుతున్న అఘాయిత్యం గురించి బయట ఎవరికీ కనిపించలేదు. ఎవరికైనా చెబితే చంపేస్తామని బెదిరించి, ఓల్డ్ ఢిల్లీలోని కశ్మీర్ గేట్ సమీపంలో ఉన్న రింగురోడ్డు వద్ద బాలికను వదిలేసి వెళ్లిపోయారు. జరిగిన దారుణం నుంచి తేరుకొని బాలిక.. ఓ ఆటోలో సమీపంలోని పోలీస్ స్టేషన్కు వెళ్లి జరిగిన విషయం చెప్పింది. పోలీ సులు కేసు నమోదు చేసుకొని, అదే రోజు రాత్రి డ్రైవర్ కుల్దీప్, కండక్టర్ సందీప్ను అరెస్టు చేశారు.

## నర్సరీ విద్యార్థినిపై డ్రైవర్ అఘాయిత్యం

ఔటర్ నార్త్ ఢిల్లీ పూతుర్ద్ అనే ప్రాంతంలోని ఓ ప్రైవేటు స్కూల్లో.. నర్సరీ చదివే ఓ చిన్నారి మీద పాఠ శాల బస్సు డ్రైవర్ పలుమార్లు లైంగి కదాడి జరిపాడు. ఆగస్టు 19వ తేదీన ఈ దారుణం చోటుచేసుకుంది. నింది తుడిని పోలీసులు అరెస్టు చేసి పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. చిన్నారి పాఠశాలలోని బాత్రూమ్కు వెళ్తుండగా అనుసరించిన దుండ గుడు.. ఆమె మీద పలుమార్లు అఘాయిత్యానికి పాల్పడినట్లు వెల్లడైంది. దీనిపై పోలీసులు ఒక ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)ను ఏర్పాటు చేశారు. ప్రతిపక్ష ఆన్ఆద్మీపార్టీ తీవ్రంగా స్పందించింది. మహిళ సీఎంగా ఉన్న ఢిల్లీ.. పిల్లల మీద లైంగికదాడులకు రాజధానిగా మారిం దని. బాధితులైన చిన్నారులను. వారి తల్లిదండ్రు లను సీఎం రేఖాగుప్తా కలిసి కనీసం పరామర్శిం చటం లేదని ఆప్ నేత సౌరభ్ విమర్శించారు.

# అమెరికా-కెనడా మధ్య వాణిజ్య యుద్ధం

**కెనడా దారుణమైన దుర్వినియోగదారు**

**కెనడాలో ఉన్న కంపెనీలన్నీ అమెరికాకు వచ్చేయాలి**

**ట్రూత్‌లో ట్రంప్ వరుస పోస్టులు**

**వాషింగ్టన్ :** అమెరికా-కెనడా మధ్య వాణిజ్య యుద్ధం రోజురోజుకూ తీవ్రరూపం దాల్చుతోంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యలకు కెనడా ప్రధాని మార్క్ కార్నీ సహా ఇతర నేతలు గట్టిగా బదులు ఇస్తుండటంతో రెండు దేశాలు సంబంధాలు దిగజారుతున్నాయి. ఈ క్రమంలోనే ట్రంప్ మరోసారి ఆ దేశంపై విరుచుకుపడ్డారు. తమకు కెనడా నుంచి ఏమీ వద్దని పేర్కొన్న ఆయన తమ సుంకాలను తప్పించుకునేందుకు అక్కడి కంపెనీలన్నీ అమెరికాకు తరలివచ్చేయాలని సూచించారు. ఆ దేశం దారుణమైన దుర్వినియోగదారు అని మండిపడ్డారు. ఈ మేరకు ట్రూత్‌లో వరుస పోస్టులు పెట్టారు. 2024 అధ్యక్ష ఎన్నికల్లో నేను పోటీ చేస్తున్నానని ప్రకటించిన సమయంలోనే డెట్రాయిట్‌లోని కీలక ఫ్యాక్టరీని మూసివేయడానికి ఫోర్డ్ సిద్ధమైంది. ఎన్నికల్లో నేను ఆధిక్యంలోకి రావడంతో ఏం జరుగుతుందో చూద్దామని ఆ సంస్థ వేచి చూసింది. ఇప్పుడు నిరంతరాయంగా నడుస్తూ.. భారీగా లాభాలను ఆర్జిస్తోంది. జనరల్ మోటార్స్, ఇతర సంస్థల విషయంలో ఇలాంటి ఎన్నో ఉదాహరణలు ఉన్నాయి. సుంకాల వల్లే ఇదంతా జరిగింది. మనకు కెనడియన్ కార్లు, పరికరాలు సహా ఏమీ వద్దు. కెనడాతో వాణిజ్యంలో అమెరికా ఏటా 60 బిలియన్ డాలర్లుకుపైగా నష్టపోతోంది. దశాబ్దాలుగా ఈ దోపిడీ జరుగుతోంది. ఏనాడో మననుంచి లాగేసుకున్న వ్యాపారాలన్నీ సుంకాలను తప్పించుకోవడానికి ఇప్పుడు అమెరికాకు బారులు తీరుతున్నాయి. కెనడా పట్ల కఠిన వైఖరిని అవలంబించడంలో గత ప్రభుత్వాలు విఫలమయ్యాయని ట్రంప్ విమర్శలు చేశారు. అమెరికా-కెనడా మధ్య వాణిజ్య ఒప్పందం చివరి నిమిషంలో రద్దయింది. అమెరికా ఇప్పటికే 50 శాతం సుంకాలతో విరుచుకుపడగా.. కెనడా సైతం అగ్రరాజ్యంపై తాజాగా ప్రతీకార సుంకాలు విధించిన సంగతి తెలిసిందే. కెనడియన్ కార్లు, ట్రక్కులు, ఆటోమోటివ్ విడిభాగాలు, ఉక్కు దిగుమతులపై ట్రంప్ 50శాతం టారిఫ్‌లు విధించారు.

# బాణాసంచా కర్మాగారంలో భారీ పేలుడు

**పేలుడు ధాటికి 11 మంది దుర్మరణం.. యూపి సీఎం యోగి ఆదిత్యనాథ్ తీవ్ర దిగ్భ్రాంతి**

**లక్నో:** ఉత్తర్‌ప్రదేశ్‌లోని కౌశాంబి జిల్లాలో సోమవారం మధ్యాహ్నం ఘోర అగ్ని ప్రమాదం జరిగింది. ఓ బాణసంచా కర్మాగారంలో భారీ పేలుడు సంభవించి 11 మంది మృతిచెందగా.. మరో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ దారుణ ఘటన పిప్రి పోలీస్ స్టేషన్ పరిధి మనోరి గ్రామంలో చోటుచేసుకుంది. మృతులను ప్రియాంజలి (5), ప్రవీణ్ సింగ్ (13), జహన్వి (12), ఆదిత్య (12), ఆదిత్య (8), రవి (8), అంజు (32), జ్ఞాన్ సింగ్ (40), విక్రమ్ సరోజ్ (35), అన్ష్ (6), నానా (4)గా పోలీసులు గుర్తించారు. మృతులంతా ఫ్యాక్టరీ చుట్టుపక్కల నివసిస్తున్న వారేనని అధికారులు తెలిపారు. సోమవారం మధ్యాహ్నం వేళ బాణసంచా కర్మాగారంలో ఒక్కసారిగా భారీ పేలుడు సంభవించింది. ఈ పేలుడు స్థానికంగా బీభత్సం సృష్టించింది. భారీ శబ్దంతో పేలుడు జరగడంతో ఫ్యాక్టరీ చుట్టుపక్కల ఇళ్లని పూర్తిగా ధ్వంసమయ్యాయి. తీవ్రంగా గాయపడిన 16 మందిని ప్రయాగ్‌రాజ్‌లోని ఎస్ఆర్ఎన్ ఆస్పత్రికి తరలించగా.. 11 మంది చికిత్సపొందుతూ మరణించారని జిల్లా మేజిస్ట్రేట్ అమిత్ పాల్ తెలిపారు. మరో ఐదుగురికి చికిత్స అందుతోందని ఆయన వెల్లడించారు. ఈ ఘటనలో మొత్తం 18 మందికి పైగా గాయపడినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. శిథిలాలను తొలగిస్తూ వాటి కింద చిక్కుకున్న వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదంపై ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తీవ్ర దిగ్భాం÷-రతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. 'కౌశాంబి జిల్లాలో ప్రమాదం తీవ్రంగా బాధించింది. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. గాయపడిన వారికి సరైన వైద్య చికిత్స అందేలా చూడాలని, బాధిత కుటుంబాలకు అన్ని విధాలా సహాయం అందించాలని స్థానిక అధికారులకు ఆదేశాలు జారీ చేశాం. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికీ రూ. 2లక్షలు, గాయపడిన వారికి ఒక్కొక్కరికీ రూ.50 వేల చొప్పున ఆర్థిక సహాయం అందించాలని ఆదేశాలు జారీ చేశాం' అని ఎక్స్ వేదికగా పోస్టు చేశారు.

# జాతీయ జెండాకు అవమానంపై మూల్యం తప్పదు

**ఖలిస్థానీ వేర్పాటువాదులకు కిరణ్ రిజిజు హెచ్చరిక**

**న్యూఢిల్లీ :** న్యూయార్క్‌లో భారత జాతీయ జెండాను అవమానించిన ఖలిస్థానీ వేర్పాటు వాదులకు కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు గట్టి వార్నింగ్ ఇచ్చారు. ఇలాంటి వారు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని ఎక్స్ వేదికగా హెచ్చరించారు. న్యూయార్క్‌లో మ్యాడిసన్ స్క్వేర్ గార్డెన్ వేదికగా జరిగిన సభలో ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ హాజరైన సందర్భంగా స్టేడియం బయట జరిగిన ఈ ఘటన తాలూకు వీడియోను మంత్రి నెట్టింట షేర్ చేశారు. 'ఆర్ఎస్ఎస్‌ను లేదా బీజేపీని విమర్శించే హక్కు మీకు ఉందని మేము ఎప్పటి నుంచో చెబుతూనే ఉన్నాము. కానీ మా దేశాన్ని అవమానించవద్దు. మీరు ఓ విషయాన్ని జాగ్రత్తగా వినండి. మా దేశాన్ని, జెండాను అవమానిస్తే భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు' అని కేంద్ర మంత్రి తన పోస్టులో వార్నింగ్ ఇచ్చారు. వీడియోలో కనిపించిన దాని ప్రకారం, స్టేడియం బయట ఖలిస్థానీలు నానా రభసా సృష్టించారు. ఓ వ్యక్తి తన కాలికి భారత జాతీయ జెండాను చుట్టుకుని అటూ ఇటూ ఊపుతూ అవమానించాడు. ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని నెట్టింట పలువురు డిమాండ్ చేశారు. నిందితులను గుర్తించాలని యూఎస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆర్ఎస్ఎస్ సంస్థ 100 ఏళ్లు పూర్తి చేసుకున్న తరుణంలో ంఊఇంఆ సంస్థ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటైన ఈ సభలో ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ ప్రసంగించారు. అమెరికాలో ఉంటూ ఉపాధి పొందే వారు కర్మ భూమి పట్ల తమ బాధ్యతను నెరవేర్చాలని పిలుపునిచ్చారు. వివిధ దేశాల్లో హిందువులు బాధ్యతాయుత జీవనంతో ఆదర్శవంతంగా నిలవాలని అన్నారు.

# భారత్ -బంగ్లా సరిహద్దుల్లో భారీగా బంగారం పట్టివేత

**కోల్‌కతా, :** భారత్-బంగ్లాదేశ్ సరిహద్దు సమీపంలో అక్రమంగా దాచి ఉంచిన బంగారాన్ని బీఎస్ఎఫ్ సిబ్బంది స్వాధీనం చేసుకున్నారు. పశ్చిమబెంగాల్-బంగ్లాదేశ్ సరిహద్దులోని బన్‌పూర్ గ్రామంలో ఓ మహిళ కొంతకాలంగా అనుమానాస్పదంగా సంచరిస్తుండటాన్ని జవాన్లు గమనించారు. అనంతరం ఆమెపై నిఘా పెట్టి ఆదివారం అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమంలోనే మహిళ ఇంట్లో సోదాలు చేయగా.. 15.6 కిలోల బంగారం బయటపడింది. దాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ పసిడి విలువ రూ.24కోట్లకు పైనే ఉంటుందని అధికారులు తెలిపారు. ఇంత పెద్ద మొత్తంలో బంగారం సరిహద్దుకు ఎలా చేరింది? దానిని ఎవరికి ఇవ్వడానికి మహిళ ప్రయత్నిస్తుందనే వివరాలు తెలుసుకోవడానికి దర్యాప్తు చేపట్టారు. దీని వెనుక అంతర్జాతీయ స్మగ్లింగ్ నెట్‌వర్క్ ఉ ండొచ్చనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆ దిశగా ఆరా తీస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.

# ఎస్సెల్ గ్రూపు దివాళ ప్రకటన

**భారీగా పడిపోయిన షేర్ల ధరలు**

**ముంబై :** ఎస్సెల్ గ్రూప్ ఛైర్మన్ సుభాష్‌చంద్రకు చెందిన మీడియా కంపెనీ జీ ఎంటర్‌టైన్‌మెంట్ ఎంటర్‌ప్రైజెస్ షేర్లు కుంగాయి. సోమవారం నాటి ట్రేడింగ్ సెషన్‌లో ఇంట్రాడేలో 14 శాతం మేర క్షీణించాయి. రూ. 86.90 వద్ద కనిష్ఠాన్ని తాకాయి. ఆ తర్వాత కాస్త కోలుకున్నాయి. గడిచిన నాలుగు సెషన్లలో ఈ షేరు విలువ 17 శాతం మేర పతనమై.. మూడు నెలల కనిష్ఠ స్థాయికి పడిపోయింది. ఎన్‌సీఎల్‌టీ తీర్పునకు వ్యతిరేకంగా కెనరా బ్యాంక్, యూనియన్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎల్‌ఐసీ హౌసింగ్ ఫైనాన్స్ అప్పీల్‌కు వెళతామని ప్రకటించిన నేపథ్యంలో ఈ షేర్లు కుంగాయి. ఎస్సెల్ గ్రూప్ వ్యవస్థాపకులు సుభాష్ చంద్ర వ్యక్తిగత దివాలా పరిష్కార ప్రణాళిక ఆమోదం పొందడంపై అసమ్మతి రుణదాతలు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేశారు. రుణదాతలు పేర్కొన్న రూ.22,006.57 కోట్ల ÷-లకెయిమ్‌లకు గానూ కేవలం రూ.6.5 కోట్లే చెల్లించేలా ఉన్న దివాలా ప్రణాళికకు ఎన్‌సీఎల్‌టీ ఆమోదం తెలపడంతో ఈ వివాదం మొదలైంది.

# 15 ఏళ్లకే సంచలనం

## దులీప్ ట్రోఫీలో 57 ఏళ్ల రికార్డు బద్దలుకొట్టిన వైభవ్ సూర్యవంశీ



భారత దేశవాళీ క్రికెట్‌లో యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ రికార్డుల మోత మోగిస్తున్నాడు. తన అద్భుతమైన బ్యాటింగ్‌తో ఇప్పటికే పలుమార్లు వార్తల్లో నిలిచిన ఈ కుర్రాడు, తాజాగా మరోసారి చరిత్ర పుటల్లోకి ఎక్కాడు. బెంగళూరు వేదికగా సెంట్రల్ జోన్‌తో జరుగుతున్న దులీప్ ట్రోఫీ 2026 సెమీఫైనల్ మ్యాచ్‌లో ఈస్ట్ జోన్ తరఫున ఆడుతూ అరుదైన ఘనత సాధించాడు. కేవలం 15 ఏళ్ల 175 రోజుల వయసులో హాఫ్ సెంచరీ చేసి, 57 ఏళ్ల సుదీర్ఘ రికార్డును బద్దలుకొట్టాడు. ఈ మ్యాచ్‌లో ఓపెనర్‌గా బరిలోకి దిగిన వైభవ్, ఆరంభం నుంచే దూకుడుగా ఆడాడు. కేవలం 42 బంతుల్లోనే సిక్సర్ బాది తన అర్ధశతకాన్ని పూర్తి చేసుకున్నాడు. తద్వారా దులీప్ ట్రోఫీ చరిత్రలో అత్యంత పిన్న వయసులో హాఫ్ సెంచరీ చేసిన ఆటగాడిగా నిలిచాడు. ఇంతకుముందు ఈ రికార్డు 1969లో లక్ష్మణ్ సింగ్ పేరిట ఉండేది. అప్పుడు ఆయన 16 ఏళ్ల 23 రోజుల వయసులో ఈ ఘనత సాధించారు. ఇప్పుడు వైభవ్ ఆ రికార్డును అధిగమించాడు. ఈ జాబితాలో పియూష్ చావ్లా (16 ఏళ్ల 307 రోజులు) మూడో స్థానంలో ఉన్నాడు.


### బ్యాటింగే కాదు, కెప్టెన్సీ కూడా..

ఈ మ్యాచ్ తొలి రోజు ఆటలో వైభవ్ తన నాయకత్వ పటిమను కూడా ప్రదర్శించాడు. ఈస్ట్ జోన్ రెగ్యులర్ కెప్టెన్ ఇషాన్ కిషన్ కుడి చేతి మణికట్టుకు గాయం కావడంతో మైదానం వీడాల్సి వచ్చింది. ఆ సమయంలో సుమారు గంటపాటు వైభవ్ జట్టుకు తాత్కాలిక కెప్టెన్‌గా వ్యవహరించాడు.

### ఆల్‌రౌండ్ నైపుణ్యం

క్వార్టర్‌ఫైనల్‌లో నార్త్ ఈస్ట్ జోన్‌పై బ్యాటింగ్‌లో విఫలమైనప్పటికీ, వైభవ్ తన లెఫ్ట్ ఆర్మ్ స్పిన్‌తో జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు. ఆ మ్యాచ్‌లో కేవలం మూడు ఓవర్లు బౌలింగ్ చేసి 11 పరుగులిచ్చి రెండు కీలక వికెట్లు పడగొట్టాడు. తన బౌలింగ్ గురించి బీసీసీఐ పంచుకున్న వీడియోలో వైభవ్ మాట్లాడుతూ.. "ఏ బ్యాటర్‌ను అడిగినా బౌలింగ్ చేయడం కూడా ఆస్వాదిస్తారు. వికెట్లు పడని సమయంలో ఇషాన్ భయ్యా నన్ను 2-3 ఓవర్లు వేయమన్నారు. నాతో బౌలింగ్ చేయించడం కొంత రిస్క్ అని భావించారు, కానీ నేను వికెట్లు తీయగలనని అతనికి తెలియదు" అని నవ్వుతూ చెప్పాడు.

"నాకు తక్కువ ఓవర్లే దొరుకుతాయని తెలుసు. అందుకే నా అత్యుత్తమ ప్రదర్శన ఇచ్చి, ఒకే స్పాట్‌లో బంతులు వేయడానికి ప్రయత్నించాను" అని తన ఆలోచనా విధానాన్ని వివరించాడు. మొత్తంగా బ్యాటింగ్, బౌలింగ్, కెప్టెన్సీతో వైభవ్ సూర్యవంశీ భారత క్రికెట్‌లో భవిష్యత్ తారగా ఎదుగుతున్నాడు.



## అంతర్జాతీయ ఫుట్‌బాల్‌కు


# మెస్సీ గుడ్‌బై

బ్యూనస్ ఎయిర్స్: అర్జెంటీనా ఫుట్‌బాల్ గ్రేట్ లియోనెల్ మెస్సీ (39) అంతర్జాతీయ కెరీర్‌కు వీడ్కోలు పలికాడు. రెండు దశాబ్దాలపాటు అర్జెంటీనాకు ప్రాతినిధ్యం వహించిన మెస్సీ.. జాతీయ జట్టుకు రిటైర్మెంట్ ప్రకటిస్తున్నట్టు సోమవారం స్పానిష్ భాషలో తన ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు చేశాడు. రికార్డు స్థాయిలో దేశం తరఫున ఆరు వరల్డ్‌కప్‌లు ఆడాడు. 2016లో కోపా కప్ ఫైనల్లో ఓటమి తర్వాత విమర్శలకు తట్టుకోలేక తొలిసారి రిటైర్మెంట్ ప్రకటించిన మెస్సీ.. అభిమానుల విజ్ఞప్తితో పునరాగమనం తర్వాత అంతా స్వర్ణయుగమే. మెస్సీ సారథ్యంలో 2022లో కతార్‌లో జరిగిన సాకర్ ప్రపంచకప్‌లో అర్జెంటీనాను విజేతగా నిలవగా.. 2026 మెగా టోర్నీ ఫైనల్లో స్పెయిన్ చేతిలో ఓడింది. అయితే, తుది పోరులో ఓడిన రెండు రోజుల తర్వాత తన రిటైర్మెంట్ లేఖను రాసినట్టు మెస్సీ తెలిపాడు. కానీ, తన తండ్రి జార్జ్ మెస్సీ అనారోగ్యం, ఆయన మృతి కారణంగా బహిర్గతపర్చడానికి సమయం తీసుకొన్నట్టు తెలిపాడు. కాగా, క్లబ్ సాకర్‌లో లియోనెల్ మరికొంత కాలం కొనసాగే అవకాశం ఉంది. ప్రస్తుతం అతడు ఇంటర్ మయామి కెప్టెన్‌గా ఉన్నాడు. మరో రెండేళ్లపాటు ఆ క్లబ్‌తో అతడికి అగ్రిమెంట్ ఉంది.

### సర్వం ధారపోశా.. లియోనెల్ భావోద్వేగ లేఖ

'ఫైనల్ ముగిసిన ఇన్ని రోజుల తర్వాత, ఎంతో ఆలోచించిన తర్వాత, జాతీయ జట్టుకు రిటైర్మెంట్ ప్రకటించాలనే నా నిర్ణయాన్ని మీకందరికి తెలియజేస్తున్నా. ఇది ఎంతో బాధ కలిగించే నిర్ణయమే అయినా.. అందుకు ఇదే సరైన సమయమని భావిస్తున్నా. అర్జెంటీనా జెర్సీ కోసం సర్వస్వం ధారపోశా. జట్టుతో కలిసి దేశానికి ఎన్నో చిరస్మరణీయ విజయాలను అందించా. అర్జెంటీనా ప్రజలను గర్వపడేలా చేయడం ఎప్పుడూ ఆనందమే. ఇక, సమయం తరిగి పోతుంది. కొన్ని అధ్యాయాలు ముగిసిపోనున్నాయి. దేశానికి ప్రాతినిధ్యం వహించడం నాకు ఎంతో ఇష్టం. నా దగ్గర ఉన్నదంతా ఇచ్చేశా. ఇక నా వద్ద ఏమీ మిగల్లేదు. ఎంతో మంది ప్రతిభగల యువ ఆటగాళ్లు దూసుకొస్తున్నారు. వారికి ఇదే తగిన సమయం. 20 ఏళ్లుగా అందించిన ప్రేమ, అభిమానానికి కృతజ్ఞతలు. ఇకపై జాతీయ జట్టుకు బయట నుంచి అభిమానించే వ్యక్తిగా ఉంటా. కుటుంబం, కోచ్, సహచరులు, జట్టు అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు. చిరస్మరణీయ జ్ఞాపకాలను నాతో తీసుకెళ్తున్నా. నా సహచరులతో కలిసి ఒకప్పుడు కలలు కన్న క్షణాలను.. మీకు అందించామనే సంతృప్తితో సగర్వంగా నిష్క్రమిస్తున్నా. అర్జెంటీనావాడిగా నన్ను పుట్టించినందుకు దేవుడికి కృతజ్ఞతలు. లెట్స్ గో అర్జెంటీనా..'

# కోర్టులోనే ఏడ్చేసిన జొకోవిచ్.. యూఎస్ ఓపెన్ నుంచి కన్నీటి వీడ్కోలు




టెన్నిస్ ప్రపంచంలో పెను సంచలనం నమోదైంది. సెర్బియా స్టార్, టెన్నిస్ దిగ్గజం నొవాక్ జొకోవిచ్‌కు యూఎస్ ఓపెన్‌లో అనూహ్య పరాభవం ఎదురైంది. రికార్డు స్థాయిలో 25వ గ్రాండ్‌స్లామ్ టైటిల్ సాధించాలన్న లక్ష్యంతో బరిలోకి దిగిన జొకోవిచ్, తొలి రౌండ్‌లోనే ఓటమి పాలై టోర్నీ నుంచి నిష్క్రమించాడు. అర్జెంటీనా ఆటగాడు మరియానో నవోనే చేతిలో ఓడిపోయి అభిమానులకు తీవ్ర నిరాశ మిగిల్చాడు. తీవ్రమైన అనారోగ్యంతో పోరాడిన జొకోవిచ్, మ్యాచ్ చివరి దశలో కోర్టులోనే కన్నీటి పర్యంతమయ్యాడు. ఆర్థర్ యాష్ స్టేడియంలో నాలుగు గంటలకు పైగా సాగిన ఈ హోరాహోరీ పోరులో నవోనే 7-6(5), 5-7, 4-6, 6-2, 6-1 తేడాతో జొకోవిచ్‌పై చారిత్రక విజయం సాధించాడు. తొలి సెట్ కోల్పోయినప్పటికీ, 39 ఏళ్ల జొకోవిచ్ అద్భుతంగా పుంజుకుని వరుసగా రెండు, మూడు సెట్లను గెలుచుకుని ఆధిక్యంలోకి దూసుకెళ్లాడు. అయితే, ఆ తర్వాత అతని శరీరం సహకరించలేదు. న్యూయార్క్‌లోని తీవ్రమైన తేమతో కూడిన వాతావరణం మ్యాచ్ ఆరంభం నుంచే జొకోవిచ్‌ను ఇబ్బంది పెట్టింది. అతను పదేపదే ఐస్ ప్యాక్‌లు అద్దుకుంటూ, తీవ్ర అస్వస్థతతో కనిపించాడు. మూడో సెట్ సమయంలో పలుమార్లు వాంతులు కూడా చేసుకున్నాడు. దీంతో టోర్నమెంట్ ఫిజియోథెరపిస్ట్ కోర్టులోకి వచ్చి చికిత్స అందించి, కొన్ని ట్యాబ్లెట్లు ఇచ్చారు. అయినప్పటికీ, నాలుగో సెట్ నుంచి నవోనే పూర్తి ఆధిపత్యం ప్రదర్శించాడు. నిర్ణయాత్మక ఐదో సెట్‌లో ప్రత్యర్థి ఆధిక్యంలో దూసుకెళుతున్నప్పుడు, గంటల తరబడి అనారోగ్యంతో, వేడితో, ప్రత్యర్థితో పోరాడి అలసిపోయిన జొకోవిచ్ తన భావోద్వేగాలను అదుపు చేసుకోలేక కోర్టులోనే కన్నీళ్లు పెట్టుకున్నాడు. స్టాండ్స్‌లో ఉన్న అతని భార్య జెలెనా కూడా తీవ్ర ఆందోళనతో కనిపించారు.

ఈ ఓటమితో గ్రాండ్‌స్లామ్ టోర్నీల్లో వరుసగా 78 తొలి రౌండ్ విజయాల జొకోవిచ్ అసాధారణ రికార్డుకు తెరపడింది. అతను చివరిసారిగా 2006 ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో ఒక మేజర్ టోర్నీ తొలి రౌండ్‌లో ఓడిపోయాడు. ఈ ఫలితంతో 25వ మేజర్ టైటిల్ సాధించాలన్న అతని ప్రయత్నానికి తాత్కాలికంగా బ్రేక్ పడింది. ఇటీవలే సిన్సినాటి ఓపెన్‌లోనూ వేడి కారణంగా ఇబ్బందిపడిన జొకోవిచ్, తగినంత మ్యాచ్ ప్రాక్టీస్ లేకుండానే యూఎస్ ఓపెన్‌లో అడుగుపెట్టడం గమనార్హం.

# మహిళల టీ20 క్రికెట్‌లో సరికొత్త చరిత్ర

### ప్రపంచంలోనే టాప్ వికెట్ టేకర్‌గా దీప్తి శర్మ



భారత మహిళా క్రికెట్ ఆల్‌రౌండర్ దీప్తి శర్మ చరిత్ర సృష్టించింది. అంతర్జాతీయ టీ20 ఫార్మాట్‌లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా ప్రపంచ రికార్డును తన పేరిట లిఖించుకుంది. దుబాయ్‌లో జరుగుతున్న మహిళల ఆసియా కప్‌లో భాగంగా నిన్న థాయ్‌లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆమె ఈ అరుదైన మైలురాయిని అందుకున్నారు. ఈ మ్యాచ్‌లో ఒక్క పరుగు కూడా ఇవ్వకుండా మూడు వికెట్లు పడగొట్టి తన అద్భుత ప్రదర్శనతో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించింది. ఈ మ్యాచ్‌కు ముందు 168 వికెట్లతో ఉన్న దీప్తి, థాయ్‌లాండ్ బౌలర్ తిపాచా పుత్తావోంగ్ (170 వికెట్లు) రికార్డును బద్దలు కొట్టేందుకు మూడు వికెట్ల దూరంలో నిలిచింది. భారత ఇన్నింగ్స్ అనంతరం 170 వికెట్లతో పుత్తావోంగ్ మ్యాచ్‌ను ముగించడంతో, దీప్తికి రికార్డు అధిగమించే అవకాశం లభించింది. తన స్పెల్‌లో తొమ్మిదో ఓవర్లో రెండు వికెట్లు తీసి పుత్తావోంగ్ రికార్డును సమం చేసింది. ఆ తర్వాత తన తర్వాతి ఓవర్ తొలి బంతికే నన్నపట్ కొంచరోయెంకాయ్‌ను ఔట్ చేసి, 171వ వికెట్‌తో ప్రపంచ రికార్డును సొంతం చేసుకుంది. ఈ మ్యాచ్‌లో దీప్తి శర్మ కేవలం 1.1 ఓవర్లు బౌలింగ్ చేసి ఒక్క పరుగు కూడా ఇవ్వకుండా 3 వికెట్లు తీయడం మరో విశేషం. ఫలితంగా మహిళల టీ20ల్లో పరుగులేమీ ఇవ్వకుండా మూడు వికెట్లు తీసిన తొలి భారత బౌలర్‌గా మరో ఘనతను సాధించింది. ఆమె దెబ్బకు థాయ్‌లాండ్ జట్టు 16.1 ఓవర్లలో కేవలం 65 పరుగులకే కుప్పకూలింది. దీంతో భారత్ 94 పరుగుల భారీ తేడాతో ఘన విజయం సాధించి, టోర్నీలో శుభారంభం చేసింది. ఈ మ్యాచ్ దీప్తి శర్మ కెరీర్‌లో 150వ టీ20 కావడం గమనార్హం. ఈ మైలురాయిని అందుకున్న మూడో భారత మహిళా క్రికెటర్‌గా హర్మన్‌ప్రీత్ కౌర్, స్మృతి మంధాన సరసన ఆమె నిలిచింది. ప్రస్తుతం 171 వికెట్లతో దీప్తి అగ్రస్థానంలో ఉండగా, ఆమె తర్వాత పుత్తావోంగ్ (170), రువాండాకు చెందిన హెన్రియెట్ ఇషిమ్వే (164), ఇంగ్లండ్ బౌలర్ సోఫీ ఎక్సెల్‌స్టోన్ (154) వరుస స్థానాల్లో ఉన్నారు.

# క్యాన్సర్ పుకార్లను తోసిపుచ్చిన నటి ప్రేమ

## సరైన జోడీ కుదిరితే రెండో పెళ్లికి ఓకే




దక్షిణాది సినీ పరిశ్రమలో ఒకప్పుడు స్టార్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగిన సీనియర్ నటి ప్రేమ.. తన వ్యక్తిగత జీవితంపై వచ్చిన పలు రూమర్లకు తాజాగా చెక్ పెట్టారు. ముఖ్యంగా తనకు క్యాన్సర్ వచ్చిందంటూ గతంలో జరిగిన ప్రచారంలో ఏమాత్రం నిజం లేదని స్పష్టం చేశారు. అదే సమయంలో తన రెండో వివాహంపై వస్తున్న వార్తలపైనా ఆమె ఆసక్తికరంగా స్పందించారు. జీవితాంతం తనకు తోడుగా ఉండే సరైన వ్యక్తి దొరికితే వయసుతో సంబంధం లేకుండా పెళ్లి చేసుకోవడానికి సిద్ధమేనని ఆమె పేర్కొన్నారు. కాగా, తెలుగు, కన్నడ చిత్ర పరిశ్రమల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ప్రేమ.. వెంకటేష్ సరసన నటించిన 'ధర్మచక్రం', కోడి రామకృష్ణ దర్శకత్వంలో తెరకెక్కిన 'దేవి' వంటి సినిమాల తో తెలుగు ప్రేక్షకులకు ఎంతో దగ్గరయ్యారు. గతంలో తనకు క్యాన్సర్ సోకిందంటూ కొన్ని వార్తలు ప్రచారంలోకి రావడంపై ప్రేమ తీవ్రంగా స్పందించారు. తాను న్యూజిలాండ్‌కు స్నేహితురాలిని కలవడానికి వెళ్లిన సమయంలో ఈ పుకార్లు వ్యాపించాయని తెలిపారు.క్యాన్సర్‌తో పోరాడి విజయం సాధించిన సోనాలి బింద్రే, మమతా మోహన్‌దాస్, గౌతమి వంటి నటీమణులను ఆమె గుర్తుచేసుకున్నారు. అయితే తనకు మాత్రం అలాంటి అనారోగ్య సమస్య ఏదీ లేదని స్పష్టం చేశారు. దేవుడి దయతో తాను సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నానని తెలిపారు. తన గురించి ఇలాంటి తప్పుడు వార్తలు రావడం బాధ కలిగించిందని చెప్పిన ప్రేమ.. ఆ సమయంలో తల్లిదండ్రుల అండ తనకు ఎంతో మానసిక బలాన్ని ఇచ్చిందని వెల్లడించారు. ప్రేమ వ్యక్తిగత జీవితంలో 2006లో వ్యాపారవేత్త జీవన్ అప్పాచ్చును వివాహం చేసుకున్నారు. అయితే కుటుంబ విభేదాల కారణంగా 2016లో వీరిద్దరూ చట్టబద్ధంగా విడాకులు తీసుకున్నారు. అప్పటి నుంచి ప్రేమ ఒంటరిగా ఉంటున్నారు. ఇటీవల ఆమె రెండో పెళ్లి చేసుకోబోతు న్నారంటూ వార్తలు రావడంతో ఈ అంశంపై కూడా ఆమె స్పందించారు. పెళ్లి అనేది పూర్తిగా తన వ్యక్తిగత నిర్ణయమని స్పష్టం చేశారు.



# 200 కోట్ల వైపు ఇరుముడి దూకుడు

## ఇరుముడి కట్టు వీడగియో సాంగ్ విడుదల చేసిన మేకర్స్




మాస్ మహారాజా రవితేజకు మరో బ్లాక్‌బస్టర్ హిట్ దక్కింది. దర్శకుడు శివ నిర్వాణ తెరకెక్కించిన 'ఇరుముడి' సినిమా బాక్సాఫీస్ వద్ద అంచనాలకు మించి దూసుకెళ్తోంది. విడుదలైనప్పటి నుంచి ప్రేక్షకుల నుంచి వస్తున్న అద్భుతమైన స్పందనతో ఈ సినిమా వరల్డ్‌వైడ్‌గా ఇప్పటికే రూ. 150 కోట్ల గ్రాస్ మార్క్‌ను దాటింది. ప్రస్తుతం అదే జోరును కొనసాగిస్తూ మరో భారీ మైలురాయిని అందుకునే దిశగా పరుగులు పెడుతోంది. 'ఇరుముడి' సినిమాకు ప్రేక్షకుల్లో ఉన్న క్రేజ్‌కు తాజా టికెట్ సేల్స్‌నే నిదర్శనంగా చెప్పొచ్చు. ప్రముఖ ఆన్‌లైన్ టికెటింగ్ ప్లాట్‌ఫామ్స్ బుక్‌మైషో, డిస్ట్రిక్ట్ ద్వారా ఇప్పటివరకు ఈ సినిమా 70 లక్షలకు పైగా టికెట్లు అమ్ముడైనట్లు సమాచారం. ఒక ప్రాంతీయ సినిమా ఈ స్థాయిలో టికెట్లను విక్రయించడం అరుదైన విషయంగా ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. 'ఇరుముడి' ఇప్పుడు రూ. 200 కోట్ల వరల్డ్‌వైడ్ గ్రాస్ దిశగా అడుగులు వేస్తోంది. ఇకపోతే రవితేజ మాస్ ఇమేజ్‌కు తగ్గ కమర్షియల్ అంశాలతో పాటు కథకు, భావోద్వేగాలకు ప్రాధాన్యత ఇవ్వడం 'ఇరుముడి' విజయానికి ప్రధాన కారణాల్లో ఒకటిగా చెబుతున్నారు. దర్శకుడు శివ నిర్వాణ తనదైన శైలిలో కథను తెరకెక్కించడంతో ప్రేక్షకులు సినిమాతో కనెక్ట్ అవుతున్నారని చిత్ర బృందం భావిస్తోంది. రవితేజ తన పాత్రలో మాస్ ఎనర్జీతో పాటు భావోద్వేగాలను కూడా బలంగా పండించారని అభిమానులు ప్రశంసిస్తున్నారు. సినిమాలోని కీలక సన్నివేశాలు ప్రేక్షకులను కదిలిస్తున్నాయని, ముఖ్యంగా క్లైమాక్స్ ఎమోషనల్ సీన్స్‌కు థియేటర్లలో మంచి స్పందన వస్తుంది. అయ్యప్ప స్వామి భక్తి, తండ్రీకూతుళ్ల మధ్య ఉండే ఆత్మీయ అనుబంధాన్ని ప్రధానంగా తీసుకుని ఈ సినిమాను రూపొందించారు. ఇక ఇదిలా ఉంటే తాజాగా ఈ సినిమా నుంచి అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న కీలకమైన 'ఇరుముడి కట్టు' వీడియో సాంగ్‌ని మేకర్స్ ఘనంగా విడుదల చేశారు. 'కట్టు కట్టు ఇరుముడి కట్టు' అంటూ సాగే ఈ గీతం విడుదలైన వెంటనే యూట్యూబ్‌తో పాటు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. సంగీత దర్శకుడు జి.వి. ప్రకాష్ కుమార్ ఈ పాటకు అందించిన ట్యూన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. హై-వోల్టేజ్ భక్తి సంగీతం, అయ్యప్ప మాలధారుల నృత్యాలు, 'స్వామియే శరణమయ్యప్ప' అనే నామస్మరణతో సాగుతున్న ఈ గీతం శ్రోతలను ఆకట్టుకుంటోంది. పాటను వింటున్న సమయంలోనే భక్తిభావం కలిగేలా మ్యూజిక్‌ను కంపోజ్ చేసిన తీరు ప్రశంసలు అందుకుంటోంది. ముఖ్యంగా మాలధారుల డ్యాన్స్ మూమెంట్స్, ఎనర్జిటిక్ బీట్స్ పాటకు మరింత జోష్‌ను తీసుకొచ్చాయి. సోషల్ మీడియాలో ఈ పాటకు సంబంధించిన వీడియోలు, రీల్స్ వైరల్ అవుతున్నాయి. 'ఇరుముడి'లో ఈ పాటతో పాటు 'విల్లాలి వీరుడు', 'మల్లెపూల పల్లకి' వంటి భక్తి గీతాలు కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

# సినీ ఇండస్ట్రీలో కొత్త జంట

## ప్రేమను అధికారికంగా ప్రకటించిన కాలభైరవ, కావ్య!



సినీ, సంగీత వర్గాల్లో కొంతకాలంగా వినిపిస్తున్న ఓ వార్తకు ఇప్పుడు అధికారిక ముద్ర పడింది. గాయకుడు కాలభైరవ, నటి కావ్య కల్యాణ్‌రామ్ తమ ప్రేమ బంధాన్ని బహిరంగంగా ప్రకటించారు. ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ఇద్దరూ తమ రిలేషన్‌షిప్‌ను వెల్లడించారు. దీంతో వీరిద్దరి మధ్య ఉన్న బంధంపై ఇన్నాళ్లుగా సాగుతున్న ఊహాగానాలకు తెరపడింది. కాలభైరవ తన ఇన్‌స్టాగ్రామ్ పోస్టులో కావ్యపై తనకున్న భావాలను ఎంతో అందంగా పంచుకున్నాడు. ఆమెతో సమయం గడపడం కొండల మధ్య కూర్చొని సెలయేటి ప్రవాహాన్ని చూస్తున్నంత ప్రశాంతంగా ఉంటుందని చెప్పాడు. ఆమెతో కలిసి చేసే ప్రతి పని ముగియకూడదనిపించే విహారయాత్రలా ఉంటుందని పేర్కొన్నాడు. చలికాలపు ఉదయం తనకు ఇష్టమైన కాఫీ తాగుతున్నంత హాయిగా ఆమెతో మాట్లాడటం అనిపిస్తుందని తెలిపాడు. ఇన్నాళ్లూ తనలో కలిగిన ఆ అనుభూతికి పేరు పెట్టలేకపోయానని కాలభైరవ చెప్పాడు. కానీ తమ ప్రయాణంలో ఓ దశలో ఆ భావన ఏంటో అర్థమైందని తెలిపాడు. అది 'హోమ్' అనే భావన అని వెల్లడించాడు. "నిన్ను తొలిసారి కలిసినప్పుడు కొత్త వ్యక్తిని కలిసినట్లు అనిపించలేదు. ఇంటికి వచ్చినట్లు అనిపించింది. అటుపై అక్కడి నుంచి వెళ్లలేదు" అంటూ కావ్యపై తన ప్రేమను వ్యక్తం చేశాడు. తమ ప్రేమ విషయాన్ని ఇప్పుడు అందరితో పంచుకోవడం ఎంతో ఆనందంగా ఉందని కాలభైరవ పేర్కొన్నాడు. జీవితాంతం ఇద్దరం ఒకరికొకరం 'హోమ్'గా ఉంటామని చెప్పుకొచ్చాడు. అతడి పోస్టు అభిమానులను ఆకట్టుకుంటోంది. పలువురు సినీ ప్రముఖులు, అభిమానులు ఈ జంటకు శుభాకాంక్షలు చెబుతున్నాడు. కాలభైరవ గాయకుడిగా తెలుగు చిత్రసీమలో తనకంటూ గుర్తింపు తెచ్చుకున్నాడు. కావ్య కల్యాణ్‌రామ్ బాలనటిగా కెరీర్ ప్రారంభించి కథానాయికగా ఎదిగింది. ఇప్పుడు వీరిద్దరూ తమ ప్రేమను అధికారికంగా ప్రకటించడంతో ఈ జంటపై అభిమానుల్లో ఆసక్తి మరింత పెరిగింది.

# అది నేను కాదు..
# ఫేక్ వీడియోపై హీరోయిన్ క్లారిటీ

సోషల్ మీడియాలో తిరుగుతున్న ఓ వీడియోపై శాలిని పాండే ఓపెన్ గా క్లారిటీ ఇచ్చారు. ఆ వీడియో తనది కాదని, పూర్తిగా AIతో తయారు చేసిన ఫేక్ వీడియో అని ఒక పోస్ట్ ద్వారా వివరణ ఇచ్చారు. కొంతకాలంగా ఆ క్లిప్ షేర్ అవుతుండటంతో అసలు అది నిజమేనా అనే సందేహాలు కూడా వచ్చాయి. ఇప్పుడు శాలినే తన ఇన్‌స్టాగ్రామ్ ద్వారా దీనిపై మాట్లాడారు. ఆ వీడియోలో కనిపిస్తున్నది తాను కాదని శాలిని స్పష్టంగా తెలియజేశారు. తనను చూపిస్తున్నట్లుగా మొత్తం వీడియోను తయారు చేశారని, టెక్నాలజీని ఇలా ఒక వ్యక్తిని టార్గెట్ చేయడానికి వాడటం చాలా ఇబ్బందికరంగా ఉందని అన్నారు. ముఖ్యంగా మహిళలను ఇలాంటి ఫేక్ కంటెంట్‌తో ఇబ్బంది పెట్టడం మరింత బాధ కలిగిస్తోందని తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ఇలాంటి AI వీడియోలను ఒక సాధారణ విషయంగా తీసుకోవద్దని కూడా శాలిని కోరింది. ఎవరైనా ఆ వీడియోను చూసినా షేర్ చేయొద్దు, ఫార్వర్డ్ చేయొద్దు, డౌన్‌లోడ్ కూడా చేయొద్దని చెప్పారు. దానిపై కామెంట్ చేయడం లేదా ఇంకేదైనా రియాక్షన్ ఇచ్చి మరింత మందికి చేరేలా చేయవద్దని, దాని బదులు వెంటనే రిపోర్ట్ చేయాలని చెప్పారు. ఈమధ్య కాలంలో AI టెక్నాలజీతో ఎవరి పోటో అయినా తీసుకుని కంటెంట్ తయారు చేయడం చాలా ఈజీ అయిపోయింది. కానీ దాని వల్ల టార్గెట్ అయిన వ్యక్తికి వచ్చే ఇబ్బందిని పట్టించుకోకుండా అలాంటి వీడియోలను వైరల్ చేయడం సరికాదని చాలామంది ఆరోపిస్తున్నారు. ఇప్పుడు షాలిని మాటల్లో కూడా కనిపించింది. అందుకే దానికి మరింత రీచ్ ఇవ్వకుండా ఆపాలని కోరారు.

PRINTED, PUBLISHED & OWNED By Rolla Raghunath Reddy, PRINTED at Teja Cards & Stationery (Printing & Stationery Supplyers) #78-1-26, Thunnuguntla Vari Street Lalapeta, Guntur - 522001.
EDITOR : Rolla Raghunath Reddy, #4-6-13, Library Road, Koritipadu 1st Lane, Near RCM School, Chandramoulinagar Guntur - 522007. Andhra Pradesh. E-mail: bharathprathinidhi@gmail.com Phone No: 8121214342